# ప్రభుత్వ పాఠశాలలను సుందరంగా, ఆహ్లాదంగా తీర్చిదిద్దాలి

- మన ఊరు మనబడి కార్యక్రమంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సమీక్ష



16లో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

గురువారం 13, జులై 2023 | 16 పేజీలు




# ఎడారిని తలపిస్తున్న.. గోదావరి

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి ఎడారిని తలపిస్తుంది. నేటికీ సాధారణ స్థాయి నీరు కూడా గోదావరిలో చేరకపోవడంతో ఇటు తాగు నీటికి, అటు సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రతి ఏటా జూన్ మాసం వచ్చిందంటే వర్షాలు మొదలై జూలై మాసం లో అంచనాలకు మించి వర్షా పాతం నమోదు అవుతూ వస్తుంది. కానీ నేడు పరిస్థితి జూన్ ముగిసి జూలై సగం భాగం పూర్తైనా ఇంత వరకు నామమాత్రపు వర్షాలు కూడా కురవకపోవడం, గోదావరిలో నీటి మట్టం అట్టడుగు స్థాయిలో కొనసాగడం ఈ సంవత్సరపు జీవన స్థితిగతులను ఏ స్థాయిలో ఉంటాయనేది ఆందోళన కలిగిస్తుంది.

జూన్ నెల ప్రవేశించిందంటే రైతులు పంట పొలాలను దుక్కులు దున్ని విత్తనాలు నాటడానికి సిద్ధమై వర్షాల కోసం ఎదురుచూసే వారు. జూలై మాసం వచ్చే సరికి మొక్క మొలకెత్తి ఎదుగుదల స్థాయిలో ఉండేది. కానీ నేటి వరకు రైతులు మూడొంతులలో ఒక వంతు భాగం కూడా దుక్కులు

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి(ఫైల్)






2లో..



2లో..

# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. 3 గంటలే కరెంట్

- ఆ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ
- కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ పాతరోజులే
- మంచుకొండ ధర్నాలో మంత్రి పువ్వాడ
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**రఘునాధపాలెం, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడు గంటలే కరెంట్ వస్తుందని, ఆ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రఘునాధపాలెం మండలం మంచుకొండలో బుధవారం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ.. ఉచితాలు వద్దంటూ రేవంత్‌రెడ్డి పేదలకు అన్యాయం చయాలని చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇక మూడు గంటలకే కరెంట్ వస్తుందని, మళ్లీ పాతరోజులు వస్తాయని తెలిపారు.



# ఆర్గనైజర్ల వలలో అన్నదాత

8లో...

- న్యాయం చేయాలని వేడుకుంటున్న రైతులు
- విత్తనోత్పత్తి వరిసాగులో కనీస నిబంధనలు పాటించని కంపెనీలు
- విత్తన సాగులో అన్నీ లోసుగులే
- ఒప్పంద పత్రాలు లేకుండానే సేద్యం
- గట్టిగా అడిగిన రైతులకు ఆర్గనైజర్ల నుంచి బెదిరింపులు



9లో...

# ముంపు గ్రామాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

-జిల్లా వైద్యశాఖ అధికారిని జేఎల్‌వి శిరీష



# ఆక్రమణలో తహసీల్దార్ కార్యాలయం

2లో...

- -చట్టాలు కాపాడే వ్యవస్థకే తనను కాపాడుకోలేని ధీనస్థితి
- -అధికారుల ఉదాశీనతే ఈ పరిస్థితులకు కారణం ..?

# ఎడారిని తలపిస్తున్న గోదావరి

(మొదటి పేజీ తరువాయి..)

కాకపోవడం, నారు వేయకపోవడం, అరకొర వేసిన విత్తనాలు మొలకెత్తకపోవడంతో ఈ సంవత్సరం వ్యవసాయం కొనసాగుతుందా అనే రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు ఈ సంవత్సరం నామమాత్రపు వర్షపాతంతో కరువు కాటకాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని పండితులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా సరిగ్గా గత సంవత్సరం ఇదే రోజు జూలై మాసం 13వ తారీఖు నాడు గోదావరి మూడవ ప్రమాద హెచ్చరికతో 53 అడుగులను మించి ప్రవహిస్తూ నది పరివాహక ప్రాంత ప్రజలను, రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. ఆనాడు రాష్ట్ర,జిల్లా ప్రభుత్వ యంత్రాంగాలు, జిల్లా మంత్రి భద్రాచలంలో బస చేసి వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఒక్క పట్టణంలోనే 19 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి సుమారు 1000 మంది ముంపు ప్రాంత ప్రజలను కేంద్రాలకు తరలించి వారికి వసతులు కల్పించారు. అదేవిదంగా 17 చోట్ల జాతీయ రహదారులు జలదిగ్బంధంలో గురై భద్రాచలం అష్టదిగ్బంధంలో కూరుకుపోయింది. నాడు కనివిని ఎరుగని రీతిలో క్రమక్రమంగా గోదావరి పెరుగుతూ జూలై మాసం 2022వ సంవత్సరం 15వ తారీఖు భద్రాచలం వద్ద గోదావరి 71.3 అడుగులకు చేరి డివిజన్ వ్యాప్తంగా డేంజర్ బెల్ మోగుతూ ప్రజల అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని, బిక్కుబిక్కుమంటూ జీవించారు. నాడు భద్రాచలం వద్ద గోదావరి ద్వీపకల్పంగా కనిపిస్తే నేడు ఎడారిలను మరిపిస్తూ ఇసుక దిబ్బలతో రాళ్ల గుట్టలతో దర్శనమిస్తున్నది. ఈ ప్రాంత ప్రజలకు జరిగితే అతివృష్టి .. లేదా అణావృష్టికి గురవుతున్నారన్నది అతిశయోక్తి కాదు. భద్రాచలం ఏజెన్సీ లో ఒక వరదలు కాకుండా శీతలకాలంలో చలి, వేసవికాలంలో ఎండ వేడి రికార్డు స్థాయిల్లో నమోదవుతాయి. నేడు వరుణుడు భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ముఖం చాటేయడం ఇటు రైతులను ఆందోళన కలిగిస్తుంటే, నేటికి వాతావరణంలో మార్పులు రాకపోవడంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన కలుగుతుంది. ప్రతి సంవత్సరం జూలై మాసం సగభాగం గడిచిన నాటికి గోదావరిని జలకళను సంతరించుకుని భక్తులతో గంగమ్మ పూజలు అందుకుంటూ ప్రకృతి ప్రేమికులు గోదావరి బ్రిడ్జిపై నుండి గోదావరిని చూడడానికి వచ్చి కోలాహాలంగా బ్రిడ్జి ప్రాంతం సందడిగా ఉండేది. ఇప్పటి పరిస్థితి ఈ విధంగా ఉండే రాబోయే రోజుల్లో జీవనదిలో కనీసం నీటి ప్రవాహం జరుగుతుందా లేక ఎడారిగా మిగిలిపోతుందా అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

అయితే నీటిపారుదల శాఖ అధికారులు వాధన మరొక విధంగా ఉన్నది. గోదావరి అతిత్వరలో జలకళను సంతరించుకుంటుందని, భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా వర్షాలు లేకపోయినా .. ఎగుర ప్రాంతాలలో ఇటీవల వర్షాలు విస్తారంగా కురిసాయని, దీని కారణంగా భూపాలపల్లి జిల్లా లక్ష్మీబ్యారేజీ నిండుకొని 13 గేట్లు తెరిచి నీటి విడుదల చేయబోతున్నారని దీంతో గోదావరికి వరద నీరు చేరే అవకాశాలు ఉంటున్నాయని పేర్కొంటున్నారు.

# ఆక్రమణలో తహసీల్దార్ కార్యాలయం

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో ఆక్రమణలదారుల అరాచకాలు రోజురోజుకు పెచ్చుమీరిపోతున్నాయి. రాష్ట్ర విభజన, జిల్లా విభజన అనంతరం అత్యంత దారుణంగా ఉనికిని కోల్పోయిన భద్రాచలం పట్టణానికి ఆక్రమణదారుల అరాచకాలతోను, అధికారుల ఉదాశీనతతోను మరింత విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటుంది. రెవెన్యూ రికార్డు ప్రకారం వందలాది ఎకరాల ప్రభుత్వ, దేవస్థానం భూములు కలిగి ఉన్న భద్రాచలం నేడు డంప్ యార్డ్ కొరకు సెంటు భూమి లేని పరిస్థితికి దిగజారింది. ఈ పాపం ఆక్రమణదారులదా ...? లేక నాకెందుకులే నా ఉద్యోగం నాకు ముఖ్యం .. ఎవరు ఎటు పోతే నాకెందుకు .. ఇది నా ఆస్తి కాదు కదా .. అని చూసి చూడనట్లు చట్టాలు కాపాడాల్సిన అదికారులు ప్రవర్తించిన తీరా ..? అని మేధావి వర్గాలు ఆరోపిస్తున్నాయి.

**-ఆక్రమణల బందీలో తహసిల్దార్ కార్యాలయం**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రాముఖ్యత కలిగి వేలాదిమంది జనాభాకు సేవలందిస్తూ నిత్యం అటు అదికారులు, ఇటు ప్రజలతో సందడిగా ఉండే భద్రాచలం తహసిల్దార్ కార్యాలయం రాష్ట్ర విభజన అనంతరం భద్రాచలం చుట్టూ ఉండే కొన్ని కాలనీలతో పాటు గ్రామాలన్ని ఆంధ్రరాష్ట్రంలో కలవడంతో బోషిబోయింది. బ్రిటిష్ కాలం నాడు నిర్మించిన తహసిల్దార్ కార్యాలయానికి ఒకవైపు సబ్‌జైలు, మరో వైపు పోలీసు స్టేషన్‌లు సరిహద్దులుగా చుట్టూ ప్రహరీ గోడలతో నిర్మితమై విశాలమైన ప్రదేశంలో సుమారు 30 అడుగుల వెడల్పు గల రహదారి కలిగి ఉండేది. అటువంటి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆక్రమణదారులు కబంధహస్తాలతో బంధించారంటే అతిశయోక్తి కాదు. నేడు తహసిల్దార్ కార్యాలయంలోనికి కానీ, సబ్ జైలుకు కానీ భారీ వాహనం వెళ్ళాలంటే రోడ్డు మార్గంలో వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. సాక్షాత్తు తహసిల్దార్ కార్యాలయం గేటు ఆవరణంలోన ఆక్రమణించుకుని నిర్మాణాలు చేపడుతున్నా అటు వైపు కన్నెత్తి అధికారులు చూడడం లేదంటే అర్ధమేమిటని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. తక్షణమే తహసిల్దార్ కార్యాలయం రహదారిని ఆక్రమించుకుని చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకుని ఆక్రమణల నుండి నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల సేవ కోసం నిర్మించబడిన తహసిల్దార్ కార్యాలయానికి మచ్చ తీసుకురాకుండా చూడాలని, దీనికి కారణమవుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు, స్థానిక కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. సాక్షాత్తు చట్టాలను కాపాడే రెవెన్యూ కార్యాలయాలనే ఆక్రమణల బంధీ నుండి కాపాడుకోలేకపోతే ఇక ప్రజల ఆస్తులను ఎలా రక్షిస్తారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

**-అధికారుల ఉదాశీనతే ఈ పరిస్థితులకు కారణం ..?**

భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు ఉదాశీనతతో వ్యవహారించడం వలన నేడు ప్రభుత్వ అవసరాలకు సెంటు భూమి లేని పరిస్థితి ఏర్పడింది. గత అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ రికార్డులను తారుమారు చేస్తూ ఏజెన్సీ చట్టాలను అడ్డం పెట్టుకుని ఆక్రమణలకు దిగుతూ, కోర్టుల ద్వారా ఆర్డర్‌లు తీసుకువస్తూ వందలాది ఎకరాల భూములు భూ మాఫియా ఆక్రమించుకున్నారని ఆరోపణలు వినిపిస్తూనే ఉన్నాయి. భద్రాచలం దేవస్థానానికి దేవాలయం చుట్టుపక్కల ఉండే భూములు, గుట్టలు ఒక్కొక్కటిగా ఆక్రమణదారుల కబంధ హస్తాల్లో చేరుకున్నాయని నేడు దేవస్థానం అభివృద్ధిలో భాగంగా ఏ నిర్మాణాలు చేపట్టాలన్నా అటువంటి నిర్మాణాలపై అడ్డు పడుతూ కోర్టు నుండి ఆర్డర్‌లు తీసుకువస్తున్నారని, ప్రభుత్వ భూముల్లో ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో భాగంగా ఎటువంటి నిర్మాణాలు చేపట్టాలన్న ఆక్రమణ దారులు అడ్డుపడుతూ కోర్టు ఆర్డర్‌లు తీసుకువస్తున్నారని ఈ పరిస్థితికి గతంలో పనిచేసిన అధికారుల ఉదాశీనతే కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ ఆస్తిని తమ సొంత ఆస్తికన్నా ఎక్కువ భరోసా చూపించి కాపాడేవారని, నేటి అధికారులు ప్రభుత్వ ఆస్తులు ఏవి ఏటు పోతే మాకెందుకు మా ఉద్యోగ భద్రత మాకు ముఖ్యం .. ఆక్రమణదారులతో విరోధం పెట్టుకుంటే మాకు వచ్చేదేంటి .. చూసి చూడనట్లు పోతే 10 కాలాల పాటు తమ ఉద్యోగం తాము ప్రశాంతంగా చేసుకోవచ్చు అనే నిర్లక్ష్య ధోరణితో పనిచేస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఏది ఏమైనా గతంలో ఇటు ప్రభుత్వ భూములు కానీ, అటు దేవస్థానం భూములు కానీ కాపాడటంలో ఉక్కుపాదం మోపి పనిచేసిన అధికారుల గురించి నేటికి ప్రజలు చెప్పుకుంటూనే ఉన్నారు. దేవస్థానంలో ఆజాద్ అనే కార్యనిర్వహణాధికారి దేవస్థానం భూములు కాపాడడంలో ఎక్కడ రాజీ పడలేదని అతని సమయంలో దేవస్థానం భూముల వైపు కన్నెత్తి చూడాలంటే ఆక్రమణదారులు భయపడే వారని నేటికి ప్రజలు చెప్పుకుంటున్నారు. నేడు దేవస్థానం కార్యనిర్వహణాధికారి పురుషోత్తటపట్నం దేవస్థానం భూములపై అదే తరహా పోరాటం నిర్వహించడం గమనార్హం.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే 3గంటలే కరెంట్

(మొదటి పేజీ తరువాయి..)

రేవంత్‌రెడ్డీ.. రైతుల గురించి, వ్యవసాయం గురించి అసలు నీకు ఏం తెలుసునని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు పవర్ ఇస్తే రైతులకు పవర్ కట్ అవుతుందని పేర్కొన్నారు. 24గంటల కరెంట్ ఇస్తే రైతులు తమకు అనుకూలమైన సమయంలో పొలాలకు నీళ్లు పెట్టుకుంటారని అన్నారు. తద్వారా సమయానుగుణంగా వ్యవసాయం చేస్తారని తెలిపారు. ఉచితాలు వద్దంటున్న రేవంత్‌రెడ్డికి రైతులు, ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఒక పక్క బీజేపీ రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలంటోందని, కాంగ్రెస్ 24గంటల విద్యుత్ వద్దంటోందని అన్నారు. ఈ రెండు పార్టీలు ప్రజలు మోసం చేయాలని చూస్తున్నాయని స్పష్టంగా అర్థమవు తోందన్నారు. రేవంత్‌రెడ్డి మాటలతో కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దళారుల కోసం, బీజేపీ ఆదాని, అంబానీ కోసం పనిచేస్తే కేసీఆర్ రైతుల కోసం పనిచేస్తు న్నారన్నారు. రైతులు మేల్కొని కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తూనే ఉందన్నారు. రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చంద్రబాబుకు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు.

## ఘనంగా గురుసత్కారం

*నార్కట్‌పల్లి,జులై 12 ప్రభాతవార్త*



గ్రామంలో నాభిశిల(బొడ్రాయి) ప్రతిష్ఠాపన చేసి గ్రామానికి మంచి చేకూరేలా పూజలు చేస్తున్న అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులుకు ఘనంగా గురుసత్కారం చేశారు. నాభిశిల ప్రతిష్ఠాపన 41వ రోజు మండల పూజ కార్యక్రమంలో భాగంగా అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా గణపతి పూజా, పంచామృతాభిషేకం, జలాభిషేకం, అలంకరణ మహోత్సవం, నైవేద్యం మహాహారతి, తీర్థ ప్రసాద వితరణ చేశారు. గ్రామ ప్రజలు అర్చకులు నరసింహాచార్యులకు గురుసత్కారం చేసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో అర్చక బృందం నాగార్జున , నవీన్ శర్మ, గట్టోజు హరిచారి, మణికంఠచార్యులు, గ్రామ పెద్దలు పైళ్ళ నర్సిరెడ్డి, బోరవెల్లి నాగిరెడ్డి, శేఖర్ రెడ్డి, భాషబోయిన భరత్, దొండ నరేశ్, భాషబోయిన దశరధ, మహిళలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి - ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి,జులై 12 ప్రభాతవార్త*



ముదిరాజ్‌ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, వారికి న్యాయం చేయడానికే ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం నార్కట్‌పల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముదిరాజ్ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ భవన నిర్మాణం మరియు పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్‌కు టిఆర్ఎస్‌కు తమ మద్దతును అందించాలని కోరారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో ఆమనను ఘణంగా సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంగం సభ్యులు పాల్గొన్నారు.

## ఏడవ రోజుకు చేరుకున్న కార్మికుల సమ్మె

### మోకాళ్ళపై అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన

*నార్కట్‌పల్లి,జులై 12 ప్రభాతవార్త*



తమ న్యాయపరమైన డిమాండ్లను తీర్చాలంటూ గ్రామపంచాయితీ సిబ్బంది రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు నిర్వహిస్తున్న గ్రామపంచాయితీ సిబ్బంది నిరవధిక సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని సమ్మె శిబిరంలో కార్మికులు మోకాళ్ళపై అర్ధనగ్న ప్రదర్శన చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసి నాయ కులు వర్రె నరసింహ, శివశంకరప్ప తదితరులు మాట్లాడుతూ సిబ్బంది అందరినీ పర్మనెంటు చేయాలని, 11వ పీఆర్సిలో నిర్ణయించిన మిని మమ్ బెసిక్ 19 వేల రూపాయలు వేతనంగా చెల్లించాలని, కారోబార్‌లు, కార్యదర్శులుగా అర్హులను నియమించాలని చేస్తున్న పలు డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం జేఏసి నాయకులను వెంటనే చర్చలకు పిలిపించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎండి గౌసుద్దీన్, ఎన్ నరసింహ మరియు మంద ఎల్లయ్య, మంద శంకర్, చిక్కుల రమేశ్, లింగస్వామి, లింగాల నర్సమ్మ, యాదమ్మ, పూలమ్మ,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు విద్యుత్ సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ శ్రేణుల నిరసన

కల్లూరు, జులై 12, ప్రభాతవార్త
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి పిలుపు మేరకు, మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ శ్రేణులు బుధవారం కల్లూరు విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిరసన తెలియజేసి, జాతీయ రహదారిపై ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ రాహుల్‌గాంధి మీద అనర్హత వేటుకి నిరసనగా కాంగ్రెస్ అధిష్ఠానం నేడు సంకల్పదీక్షకు పిలుపునిస్తే బిజెపి బి పార్టీ బీఆర్ఎస్ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి



మాటలను వక్రీకరిస్తూ ఓటమి భయంతో తప్పుడు ప్రచారం చేస్తూ రైతులపై మొసలికన్నీరు కారుస్తూ వారిని రెచ్చగొట్టాలను కోవడం రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. రైతుల కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తామన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్లో తప్పులేదన్నారు. రైతులకు ఋణమాఫీ చేయకుండా వారిని మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వమే నిజమైన రైతు వ్యతిరేక ప్రభుత్వమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కీసర శ్రీనివాసరెడ్డి, మండల బీసి సెల్ అధ్యక్షులు గుండ్ల పుల్లారావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు చోటు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొదమసింహం వంశీ, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రావూరి వెంకటేశ్వరరావు, కత్తి మాధవరెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించడం దారుణం: పొంగులేటి



తల్లాడ, జులై 12, ప్రభాతవార్త
బీఆర్ఎస్ నాయకులు భయపడే పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించడం దారుణం అని మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ పిలుపు మేరకు విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, ఒకేసారి ఋణమాఫీ ప్రకటించిన చరిత్ర ఉందని, దీంతో భయపడే రేవంత్‌రెడ్డిపై రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. విద్యుత్ పేరుతో తెలంగాణ రాష్ట్రం అరవై వేల కోట్లు అప్పులపాలు చేసిందన్నారు. 24 గంటల ఉచిత కరెంట్ అని కేవలం 9 గంటల కరెంట్ మాత్రమే ఇస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఏడీఈ షేక్ ఖాదర్‌బాబాకు వినతిపత్రం సమర్పించారు. సంభాని, పొంగులేటి అనుచరులు ర్యాలీగా తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో మానవతారాయ్, కొండూరు సుధాకర్, కాపా సుధాకర్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దగ్గుల రఘుపతిరెడ్డి, తూము వెంకట నారాయణ, ఎర్రి నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, చిత్తలూరి రమేష్, కటికి కిరణ్, షేక్ యాకుబ్‌పాషా, షేక్ మీర్జామైబు, పొట్టేటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



తల్లాడ, జులై 12, ప్రభాతవార్త
గ్రామపంచాయితీ కార్మికులు గత వారం రోజుల నుండి తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం ఆందోళన చేస్తుండగా ప్రభుత్వం పట్టించుకోవటాన్ని నిరసిస్తూ బుధవారం అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గొంతెమ్మ కోరికలు కోరటం లేదని, శ్రమకు ఫలితం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, ప్రభుత్వం ఇప్పటికైనా తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముందు డిసిసి ఉపాధ్యక్షుడు మానవతారాయ్ సంఘీభావం తెలపగా ఈ కార్యక్రమంలో నంగసాని శ్రీహరి, దురిశెట్టి కృష్ణ, బొగ్గుల కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, వేలాద్రి, బాబూరావు, మురళి, ఎల్లారావు, నల్లగట్ల లాజర్, భవాని తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

తల్లాడ, జులై 12, ప్రభాతవార్త
విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అంజనాపురంలో ముష్యా మురళి, కేతినేని చలపతి ఆధ్వర్యంలో, గొల్లగూడెంలో కోడూరి వీరకృష్ణ ఆధ్వర్యంలో, అన్నారుగూడెంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అనుచరులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నినాదాలు చేశారు.

## దిగ్విజయంగా కొనసాగుతున్న మధ్యాహ్న భోజన పథకం



తల్లాడ, జులై 12, ప్రభాతవార్త
తల్లాడ మండల హెడ్ క్వార్టర్‌లో అంబేద్కర్ కమ్యూనిటి హాల్ సాధన కమిటి ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం దిగ్విజయంగా కొనసాగుతోంది. బుధవారం కార్యక్రమాన్ని తల్లాడ ఈఓ సువర్ణ ఉమ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమాన్ని అమలుచేస్తున్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మోదుగు ఆశీర్వాదం, ఉపాధ్యక్షులు, ఆత్మ డైరెక్టర్, తల్లాడ మాజీ ఎంపిపి రాము, కార్యదర్శి బసవయ్య, సహాయ కార్యదర్శి బోనాసి శ్రీనివాసరావు, కోశాధికారి తేళ్ళూరి చిన్నయేసు, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, అద్దంకి ప్రసాద్, నారాయణపురం పాస్టర్ ఎస్. ఇశ్రాయేలు, కార్మికులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ సక్సెస్




తల్లాడ, జులై 12, ప్రభాతవార్త
వామపక్ష విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చిన రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కార్యక్రమంలో భాగంగా బుధవారం తల్లాడలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో బంద్ సక్సెస్ అయింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లి నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో పెండింగ్ పాఠ్యపుస్తకాలు, విద్యార్థులకు యూనిఫాం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, మన ఊరు, మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలని నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని, ఫీజులను నియంత్రించాలని, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్, కార్తీక్ గోపి, శశి, రాము, బి. అనిల్, శివ పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డలకు దుప్పట్లు, దోమతెరలు పంపిణీ

తల్లాడ, జులై 12, ప్రభాతవార్త



ఇమ్మానియేలు మినిస్ట్రీస్ సంస్థ నేతలు ఏన్కూరు మండలం కొత్తమేడేపల్లిలో నివశిస్తున్న 60 అడవి కోయ గిరిజన కుటుంబాలకు 400 మంది ప్రజలకు బుధవారం దుప్పట్లు, దోమ తెరలు, బెడ్ షీట్లు, పచ్చడి డబ్బాలు, మిఠాయిలు, చాక్లెట్లు, బిస్కెట్లు అందజేసి ఔదార్యం చాటుకున్నారు. పాస్టర్ నీలం శ్రీదేవి మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలు, చిన్నారులకు సరైన పోషక ఆహారం అందడం లేదని, ప్రభుత్వం, దాతలు స్పందించి వీరిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇమ్మానియేలు మినిస్ట్రీస్ సంస్థ బృందం సభ్యులు పాస్టర్ కెటియుపిఎఫ్ నీలం విజయరాజు, శ్రీదేవి, పవన్ పాల్, ప్రియాంక, బ్రదర్ జాషువా, ఉంగి సతీష్, బీమ్ల రాజకుమార్, సమ్మక్క, సుక్కి, దేవా, మల్లా, కేశమ్మ, కొశయ్య, ఎస్ఈటీ, మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటి నిర్వాహకులు ఇస్నేపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఇల్లెందులో విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :
ఐక్య వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ ఇల్లెందులో బుధవారం సంపూర్ణంగా విజయవంతం అయిందని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు యనగంటి వంశీవర్ధన్, హరీష్‌గౌడ్, భయ్యా అభిమన్యు, గణేష్, భూక్యా శ్యామ్ తెలిపారు. ఇల్లెందు పట్టణం, మండలంలోని అన్ని విద్యా సంస్థలను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బంద్ చేసినట్లు తెలిపారు. విద్యారంగానికి తక్కువ బడ్జెట్ కేటాయిస్తూ విద్య పట్ల వివక్షత చూపుతున్నారని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు రాలేదని, భవనాలు అంతంత మాత్రంగా ఉన్నాయని, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్తు, ప్రహరి, ఉపాధ్యాయుల లేమి, స్కావెంజర్ల కొరత తదితర సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్థసారది, తరుణ్, మహేష్, జి.గణేష్, శ్యామ్, హరీష్, వినయ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టపరమైన డిమాండ్లను పరిష్కరించాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:
గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు సీపీఐ, ఏఐటియూసి ఱుసంఘీభావం బుధవారం తెలిపాయి. సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు గుగులోత్ రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని, వారి పనులను గుర్తించి పనికి తగిన వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడి చేపిస్తున్నారని, ఉద్యోగ భద్రత పీఎఫ్ ఇన్సూరెన్ ,హెల్త్ కార్డు, గ్రాడ్యూటి, పెన్షన్, ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎజ్జు భాస్కర్, అయిత శ్రీరాములు, బానోత్ వీరన్న, ఇస్లావత్ రవీందర్, వి. సతీష్, సుందర్‌పాల్, గ్రామపంచాయతీల కమిటీ బాధ్యులు మూడు బిచ్చు, మాలోత్ సతీష్, నాగేశ్వరావు, ఎర్రయ్య, వెంకటచారి, ఆశోక్, భాస్కర్, నదీమ్, వెంకటమ్మ, ఉదయ్ పాల్గొన్నారు.
గత ఏడు రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, లక్కినేని సురేందర్‌రావు, భూక్య దళ్‌సింగ్, ఇప్టూ రాష్ట్ర నాయకులు రాంసింగ్,ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్‌లు సంఘీభావం బుధవారం తెలిపారు. జేఏసీ పిలుపులో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు.

## క్రాప్ బుకింగ్ యాప్‌లో పంటల నమోదు

టేకులపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని పంటల నమోదు క్రాప్ బుకింగ్ యాప్ ద్వారా రైతుల పంటలను సర్వే చేయడం బుధవారం నిర్వహించడం జరిగిందని వ్యవసాయ అధికారి ఎన్. అన్నపూర్ణ తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె. అభిమన్యుడు రోళ్లపాడు, బేతంపూడి, కోయగూడెం, బద్దుతండా గ్రామాలలోని పంటల నమోదు ప్రక్రియలో క్రాప్ బుకింగ్ యాప్‌లో 20మంది రైతుల సర్వే నంబర్‌లో ఏరకమైన పంటలు వేశారో యాప్‌లో నమోదు ఏ రకంగా చేశారో పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్యాలయపు ఎవోబి సాయి, నారాయణ, మండల ఎవోఎన్ అన్నపూర్ణ, ఎఇఒలు విశాల, శ్రావణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

గుండాల, జులై 12 ప్రభాతవార్త :
వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యా సంస్థల బంద్ మండలంలో బంధవారం విజయవంతమైంది. ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్, పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి బానోతు నరేందర్, పిడియస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్‌లు పాల్గొని మాట్లాడుతూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపులో విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసారన్నారు.సమస్యలపట్ల ప్రభుత్వానికి చిత్తశుద్దిలేదని విమర్శించారు. ఖాళీగా పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రైవేట్ స్కూళ్ళల్లో ఫీజుల నియంత్రణ లేదన్నారు.




## విద్యాసంస్థలు బంద్ విజయవంతం ఏఐఎస్ఎఫ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



విద్యారంగ సమస్యల పరిష్కారానికి వామపక్ష విద్యార్ధి సంఘాల పిలుపులో భాగంగా బుధవారం తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు తాటిపూడి రమేష్ అన్నారు. దుమ్ముగూడెం గ్రామంలో ఏఐఎస్ఎఫ్ తలపెట్టిన విద్యాసంస్థల బంద్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని విద్యార్ధులకు యూనిఫాంతో పాటు మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్ధులు జీ.కిరణ్, బీ.చైతన్య, వరుణ్‌తేజ్, వెంకటేష్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వంట ఏజెన్సీల బిల్లులు బ్యాంకుల జమ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని పాఠశాలల్లో పనిచేస్తున్న 103 వంట ఏజెన్సీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వారి ఖాతాలలో బుధవారం జమ చేసినట్లు దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 103 వంట ఏజెన్సీలకు బకాయి ఉన్న గుడ్లు బిల్లులు జనవరి 2023 నుండి ఏప్రిల్ 2023 వరకు 6,56,000లు ప్రాథమిక పాఠశాలలకు మార్చి నెల వంటఖర్చు 4,52,000 ఉన్నత పాఠశాలలకు ఫిబ్రవరి నెల వంటఖర్చు రూ.60వేలు వారి వంట ఏజెన్సీ ఖాతాలలో జమ చేసినట్లు ఎంఈవో తెలిపారు.

## దాతృత్వాన్ని చాటుకున్న ఆరోగ్య కార్యకర్త

చర్ల ప్రభాతవార్త:



తను విధులు నిర్వహిస్తున్న ఉపకేంద్ర పరిధిలోని క్రాంతిపురం ఆ గ్రామంలోని పరిస్థితులు చూసి చలించిపోయి తనకున్నంతోల చిన్న సమాయం చేయాలని సంకల్పంతో అంగన్వాడీ కేంద్రానికి చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కొయ్యూరు ఉపకేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యకర్త కోర్స హైమవతి వచ్చే పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు.

## అదుపు తప్పి కలవర్టును ఢీ కొట్టిన ఇసుక లారీ

చర్ల ప్రభాతవార్త:

భద్రాద్రికొత్తగూడెం చర్ల మండలం తాలిపేరు బ్రిడ్జి వద్ద ఇసుక లారీ అదుపుతప్పి బ్రిడ్జిని ఢీ కొట్టిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే టీఎస్ 29 3699 నెంబర్ గల కోదాడకి చెందిన లారీ వెంకటాపురం మండలం గొల్లగూడెం ఇసుక ర్యాంపు నుండి ఇసుక లోడుతో చర్ల మీదుగా భద్రాచలం వచ్చే మార్గంలో తాలిపేరు బ్రిడ్జిని ఢీ కొట్టడం జరిగింది. డ్రైవర్ మద్యం మత్తులో ఉండి అతివేగంగా లారీని నడపడం వల్లే ఈ సంఘటన జరిగినట్లు స్థానికులు తెలియజేస్తున్నారు. అయితే ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుదవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. లక్ష్మీనగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ ఆ పార్టీ మండల అద్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ... బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ బాలసాని లక్ష్మీనారాయణ ఆదేశాల ప్రకారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధంచేస్తున్నారని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ యొక్క వైఖరి స్పష్టమైందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యదర్శి కణితి రాముడు, తునికి కామేశ్వరరావు,ఎం.డీ.జానిపాషా, సర్పంచ్ సోడి కొండయ్య, దామెర్ల శ్రీనివాసరావు, కొత్త మల్లేశ్వరరావు, పూసం సావిత్రి, కణితి రాజమ్మ, జిలకర్ర గంగరాజు, పొడియం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం మేమున్నాం సంస్థ ఆధ్వంలో ఆర్థిక సాయం

చర్ల ప్రభాతవార్త:



నాయకుల కాలనీకి చెందిన లంగారి గంగాధర్ యొక్క అక్క కొడుకైన పున్నం సాగర్ కాలి పిక్కల వద్ద అనుకొని గడ్డ రావడం, అది పెద్దగా పెరుగుతూండడంతో ఆసుపత్రిలో చికిత్స కోసం డబ్బులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. వారు మీకోసం మేమున్నాం సంస్థను సంప్రదించగా, వెంటనే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి పంపడం, అక్కడి నుంచి కొత్తగూడెం మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో అడ్మిట్ చేయించడం, తర్వాత మైక్రో ఆపరేషన్ చేయాలని, అక్కడి నుంచి హైదరాబాద్ ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. దాతలు అందించిన రూ.9వేల వితరణను బొజ్జ రాధికా రాణి చేతులమీదుగా చర్లలోని మేమున్నాం కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభాదాస్, చెరుకూరి శ్రీఖర్, తాండవ రాయుడు, దొడ్డి సూరిబాబు, కొమరవరపు రవి, తన్నీరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నాయకులను చర్చలకు పిలిచి, సమ్మెను విరమింపజేయాలి

-మచ్చ వెంకటేశ్వర్లు

భద్రాచలం ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని భద్రాచలంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రారంభిస్తూ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సమాజంలో ఎవరూ చేయలేని సేవను పంచాయతీ కార్మికులు చేస్తున్నారని, కానీ అందరికంటే తక్కువ వేతనంతో వాళ్ళ జీవితాలు వెలదీస్తున్నారని, ఇది సరైన విధానం కాదని, న్యాయ సమ్మతమైనవి కావున ప్రభుత్వం వెంటనే కార్మిక నాయకులను చర్చలకు పిలిచి పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని కోరారు. ప్రజలు కూడా అర్థం చేసుకొని వారు చేసే న్యాయమైన సమ్మెకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భూక్య రమేష్, ఎన్.నాగరాజు, సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, వై.వెంకట్రామారావు సంఘీభావం తెలిపారు.



## కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

బచ్చన్నపేట, జూలై 12 ప్రభాతవార్త :



మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. అనంతరం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ, టీఆర్ఎస్ రెండూ ఒకటేనని, మరొకసారి అర్థమైందని రాహుల్గఆంధీ మీద ఎంపీ అనర్హత వేటు విషయంలో ఏఐసీసీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పట్టణ శాఖ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, జిల్లా ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, మండల ప్రచార కార్యదర్శి జంగిలి స్వామి, మండల కోశాధికారి దేవరకొండ రమేష్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ కరుణాకరరెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బొమ్మల వేణు వందన, దాచెపల్లి రాజయ్య, రమేస్, అవదూత శ్రీనివాస్, నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, రాంరెడ్డి, రాము, ప్రవీణ్, ఎల్లారెడ్డి, నరేష్, సుధాకర్ పాల్గొన్నారు.

## మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్ సురేష్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 12 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా డివిజన్‌పరిదిలోని ఇందిరానగర్‌లో స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేశారు. బుధవారం జరిగిన ఈకార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ అడవులు ఉంటేనే సకాలంలో వర్షాలు కురిసే పంటలు పండుతాయని తెలిపారు. చెట్లు మనం విడిచిన విషవాయువును పీల్చుకుని మనకు ప్రాణవాయువును అందిస్తాయని పేర్కొన్నారు. కనుక మొక్కలను కంటికి రెప్పలా కాపాడుతూ వాటిని సంరక్షించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వార్డుసభ్యుడు శోభన్‌బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్య, వాచర్లు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై కక్షతోనే పిల్లల హత్య

### - రాయపట్నం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీస్‌లు

### - వివరాలు వెల్లడించిన వైరా ఏసిపి రెహమాన్

**మధిర, జులై 12, ప్రభాతవార్త**

గడచిన రెండు రోజుల క్రితం సోమవారం రాయపట్నంలో చిన్నారులను హత్యచేసిన కసాయి తండ్రి శివరాంగోపాల్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వైరా ఏసిపి రెహమాన్ తెలిపారు. బుధవారం మధిర సిఐ జే. వసంతకుమార్, పట్టణ ఎస్‌హెచ్‌ఓ, ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్, ఎస్సై సోమ సతీష్‌కుమార్‌తో కలిసి ఆయన సిఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. నిందితుడు గత కొంత కాలంగా నేర ప్రవృత్తికి అలవాటు పడి, చెడు వ్యవనాలకు లోనై భార్యతో తరచు గొడవలు పడేవారన్నారు. ఇతని చర్యలకు విసిగిపోయిన భార్య పిల్లలతో కలిసి వేరేగా ఉంటుందని తెలిపారు. ఇటీవలే చోరీ కేసులో జైలుకి వెళ్ళి బెయిల్‌పై బయటకు వచ్చిన నిందితుడు భార్యపై కక్షతో సంఘటన జరిగిన రోజు స్కూల్ నుండి పిల్లలను తీసుకువెళ్ళి హత్య చేసి పరారయ్యాడని తెలిపారు. ప్రత్యేకంగా రెండు బృందాలను ఏర్పాటు చేసి, నిందితులని



24 గంటల్లో అదుపులోకి తీసుకున్నామని, తమ విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించినట్లు ఏసిపి తెలిపారు. ఇతనిపై ఐపిసి 302, 498(ఏ) సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి కోర్టుకి రిమాండ్ చేయటం జరిగిందని ఆయన తెలిపారు. కర్కషత్వంతో కన్నబిడ్డలను కిరాతకంగా హత్య చేసిన నిందితుడికి శిక్ష పడేలా చేస్తామన్నారు.




## విద్యాసంస్థల బంద్ విజయవంతం




**మధిర, జులై 12, ప్రభాతవార్త**

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా మధిర పట్టణ, మండల వ్యాప్తంగా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. మధిర పట్టణంలో ఏఐఎస్ఎఫ్‌తో పాటు ఇతర సంఘాల ఆధ్వర్యంలో గర్ల్స్ హైస్కూల్ నుండి పట్టణంలో విద్యార్థులతో ర్యాలి నిర్వహించారు. ఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేట్ ఫీజుల దందా కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూనిఫామ్ ఇవ్వలేదని, కొన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదని, చదువులు చెప్పే టీచర్లు లేరని, పారిశుద్ధ్య కార్మికులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. మన ఊరు - మన బస్తీ - మన బడి నిధులు గుత్తేదారులు తూతూ మంత్రంగా మాత్రమే పనుల జరిగాయని, ఎక్కడా సరిగ్గా పాఠశాలలకు ఉపయోగపడింది లేదన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి బంద్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. బంద్‌కు సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా నాయకులు యంగల ఉజ్వల్, చరణ్, అన్నవరపు అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**మధిర, జులై 12, ప్రభాతవార్త**

రైతులకు ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, రైతు నాయకులు చావా వేణుబాబు మాట్లాడుతూ రైతులకు 3 గంటలు విద్యుత్ సరిపోతుందని చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు మూడు పంటలకు సరిపోను 24 గంటల కరెంట్ ఉచితంగా అందిస్తూ రైతు సంక్షేమానికి కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీలో వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ అందించిన చరిత్ర కాంగ్రెస్‌దే



**సత్తుపల్లి, జూలై 12, ప్రభాతవార్త:**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌రాష్ట్రంలో ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత కరెంటు పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ వద్ద బీఆర్ఎస్ రేవంత్‌రెడ్డి మాటలు వక్రీకరించడాన్ని నిరసిస్తూ నిరసన ర్యాలీలు, కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.. గంగారం సబ్ స్టేషన్ వద్ద బుధవారం కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు శివ వేణు, కొత్రపాటి సాల్మన్‌రాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, ఉడతనేని అప్పారావుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. డా. మట్లా దయానంద్, రాఘుమయి, నరుకుళ్ల అప్పారావు, నారాయణవరపు శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో మర్లపాడు సబ్ స్టేషన్ వద్ద నిరసన ర్యాలీ నిర్వహించి, పోటూరి మానవతా రాయి, ఐ కృష్ణల ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తానన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలలో తప్పులేదని అన్నారు. . రైతులకు 24 గం. విద్యుత్ ఇస్తున్నామని, చెప్పి, ప్రైవేటు విద్యుత్ సంస్థల వద్ద అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్ల చేస్తూ కమిషన్లు దండుకొని కరెంటు దొంగగా కేసీఆర్ పేరు పొందారని డా. దయానంద్, మానవతారాయ్‌లు వేరు వేరుగా విమర్శించారు. కిష్టాపురం గ్రామంలో సబ్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ నాయకులు సీహెచ్. జగదీష్‌ల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోట రాజేష్; బీసీ సెల్ అ ధ్యక్షులు పొదిలి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు ఎ.కుమారి, మొరిశెట్టి సాంబశివరావు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా సండ్ర

**సత్తుపల్లి, జూలై 12, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ బోర్డు అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను నియమిస్తూ రాష్ట్ర ఉధ్యానవన శాఖ డైరెక్టర్ ఎం. హనుమంతరావు ఉత్వర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి వ్యవసాయ శాఖ మంత్రి చైర్మన్‌గా ఉంటూ ఈయనతో పాటు మరో ఇద్దరు ఎమ్మెల్యేలను కమిటీ మెంబర్‌లుగా నియమిస్తూ వీరితో పాటు మరో 17 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. మొత్తం 22 మంది సభ్యులుగల కమిటీ ఏడాది పాటు ఆయిల్‌ఫామ్ యాక్టు నిబంధనల ప్రకారం కొనాసాగను న్నారు. ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ తోటలు విస్తారంగా సాగు చేస్తున్న దృష్ట్యా ఆయిల్ ఫామ్ రైతుకలు మరింత ప్రోత్సాహం ఇచ్చేందుకు ఎమ్మెల్యే సండ్రను ఈ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా ఎంపిక చేశారు. ఈ పధవి పట్ల బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు అభినందనలు తెలిపారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం

**వైరా,జులై12,ప్రభాతవార్త:**

విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల కిరణ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్కూలు సమస్యలు పరిష్కరించాలని, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని విద్యాసంస్థల బంద్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమైన నేపద్యంలో కనీసం పాఠశాలలో మౌళిక సదుపాయాలు లేకపోవడం వలన విద్యార్థుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రతి పాఠశాలలు, కళాశాలలో స్వచ్ఛ కార్మికులను నియమించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పధకాన్ని ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించి మరుగుదొడ్లు మూత్రశాలలు ఏర్పాటుచేయాలన్నారు. ప్రైవేటు కార్పొరేట్ కబంధ హస్తాల్లో ప్రభుత్వ విద్యను బంధీ చేస్తూ ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలకు ఊతమిస్తున్నాయన్నారు.

## కామేపల్లిలో భారీ వర్షం

కామేపల్లి: మండలంలో బుధవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం నుండి రాత్రి వరకు విరామం లేకుండా వర్షం కురిసింది. భారీ వర్షం కురియడంతో రైతులతో పాటు వ్యవసాయ కూలీలలో ఆనందంవ్యక్తం అవుతుంది.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం

**బోనకల్ ప్రభాతవార్త:**



రాపల్లి జానికిపురం గ్రామాలలో రూ.20లక్షల అంచనా గల సిసి రోడ్లకు జడ్‌పి చైర్మన్ లింగాల శంకుస్థాపన చేశారు. జానికిపురం గ్రామం నుండి బోనకల్ బ్రిడ్జి కింద సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి రేవంత్ రెడ్డి రైతులకు 3 గంటలు కరెంటు చాలు అని అన్న వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు కలిసి భారీ బైక్ ర్యాలీను నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు చేబ్రోలు మల్లికార్జునరావు, మోదుగుల వేమూరి ప్రసాద్, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, గుండప్పనేను జానకిపురం సర్పంచ్ చిలకా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్

**బోనకల్ ప్రభాతవార్త:**



సీఎం కేసీఆర్ విద్యుత్ సంస్థలను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం రావినూతల విద్యుత్ సబ్ స్టేషన్ ముందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ రైతు పేరు చెప్పి ప్రైవేటు సంస్థల నుంచి కమీషన్లు కాజేస్తూ రైతుల్ని మోసం చేస్తున్నటువంటి కెసిఆర్ బండారాన్ని రేవంత్‌రెడ్డి బయట పెడితే జీర్ణించుకోలేని కేసీఆర్ కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, సర్పంచులు ఎర్రశెట్టి సుబ్బారావు, ములకారపు రవి, కిసాన్ సెల్ నాయకులు నల్లమోతు సత్యనారాయణ, బంధం తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణా చేస్తున్న లారీల స్వాధీనం

**బోనకల్ ప్రభాతవార్త:**



సరైన పత్రాలు లేకుండా ఆంధ్రా నుంచి తెలంగాణకు అక్రమంగా ఇసుక ప్రవేశిస్తుందన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ బోల్లెద్దు సాయికుమార్ బుధవారం తెల్లవారుజామున దాడులు నిర్వహించి సరైన పత్రాలు లేని మూడు ఇసుక లారీలను స్వాధీనం చేసుకుని తదుపరి చట్టపరమైన చర్యల కోసం సంబంధిత మైనింగ్ విభాగానికి అప్పగించడం జరిగింది. ఈ దాడుల్లో పోలీస్ స్టేసన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

**ఎర్రుపాలెం ప్రభాతవార్త:**



పిసిసి అధ్యక్షునిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసనగా బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు కార్యకర్తలతో ర్యాలీ చేపట్టి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శీలం కవిత, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, నాయకులు కోటపాటి పాండురంగారావు, శేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కంచర్ల వెంకటనర్సయ్య, యన్నం పిచ్చిరెడ్డి, లక్కిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థికి ఆర్థిక సాయం

*పాల్వంచ, జూలై 12 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని ఒడ్డుగూడెంలో నివసిస్తున్న గజేంద్ర వెంకటప్పయ్య, సరస్వతి దంపతుల కుమారుడు కిరణ్ తేజ పదవ తరగతిలో 9.8గ్రేడ్ మారునకలు సాధించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి బాసర ఐఐటీలో సీటు సాధించాడు. ఫ్రీ సీటు అయినా కూడా అక్కడికి వెళ్లడానికి బుక్స్ కొనడానికి, హాస్టల్‌లో ఉండానికి కావాల్సిన సామాన్లకు కోసం డబ్బుల కు ఇబ్బంది పడుతూ వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ దగ్గరికి వచ్చి తెలియజేశారు. వెంటనే స్పందించిన ఆయన అగర్వాల్ ఆలోమొబైల్ అధినేత సచిన్ అగర్వాల్ సహకారంతో రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి

**- బీఎస్పీ ఆధ్వర్యంలో ఆస్పత్రి ఎదుట ఆందోళన**

*పాల్వంచ, జూలై 12 - ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఆస్పత్రిలో అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని పాల్వంచ ఆస్పత్రి ఎదుట బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి మాట్లాడవారు. గత ఏడాది నుంచి అంబులెన్స్ సౌకర్యం లేదని అన్నారు. అంబులెన్స్ మంజూరు చేయాలని పలుమార్లు డీఎంహెచ్‌వోను కోరినా ఎలాంటి స్పందన లేదని ఆరోపించారు. గిరిజనులకు అందుబాటులో అంబులెన్స్ సర్వీసును ఉంచాలని సూచించారు. జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, బండి రమణి, కోళ్లపూడి ప్రవీన్ కుమార్, కేతిని కుమారి, కాటబోయిన వసుంధర, ఏడెల్లి మార్తమ్మలు పాల్గొన్నారు.

## దళితబందు పథకంలో మాలలకు ప్రాధాన్యత కల్పించాలి

*కొత్తగూడెం టౌన్, జూలై 12 - ప్రభాతవార్త:*

జిల్లాలో ఉన్న మాలలకు దళితబందు పథకంలో ప్రాధాన్యత కల్పించాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ అన్నారు. ఈ నెల 14వ తేదీన నిర్వహించే నిరసన దీక్షలను విజయవంతం చేయాలని కోరారు. రామవరంలోని మాలమహానాడు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో 14వ తేదీన శుక్రవారం నాడు ఒకరోజు దీక్ష నిరసన కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షా శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నియోజకవర్గంలోని మాలలు అందరూ తరలి రావాలని కోరారు. బడికల పుష్పలత, మాధవిలత, లావణ్య, స్వర్ణలత, గుడివాడ రాము, మూర్తి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు సగం బిల్లులు చెల్లింపు

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 12 - ప్రభాతవార్త:*

సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగానే కార్మికులకు వంట కార్మికులకు రావాల్సిన 8 నెలల బిల్లు బకాయిలో నాలుగు నెలల బిల్లులు చెల్లించిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ విమర్శించారు. మద్యాహ్న భోజన కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె బుధవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. సగం బిల్లులు మంజూరు చేయడంపై కార్మికులు చెవిలో పువ్వు ధరించి నిరసన తెలిపారు. ఈ శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వంపై ఎస్టీ బిల్లులు, బకాయి వేతనాలు ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన రూ.3






వేల గౌరవ వేతనం అమలు చేయకుండా కార్మికుల జీవితాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి, విజయలక్ష్మీ, పుష్పావతి, ప్రభావతి, మంగ, వెంకటలక్ష్మీ, గడ్డం రాధ, ఇందిర, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండించిన ఎడవల్లి

*లక్ష్మీదేవిపల్లి, జూలై 12 - ప్రభాతవార్త:*



పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ తీవ్రంగా ఖండించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. మండలంలోని సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. రేవంత్‌రెడ్డి ఎన్ఆర్ఐ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చే క్రమంలో ఉచిత విద్యుత్ గురించి మాట్లాడిన మాటలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య, విద్యుత్ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఖండిస్తే వారు తట్టుకోలేక ఈ విధంగా మాటలాడటం ఎంత కరెక్టు అని అన్నారు. ఆంతోటి పాల్, కొప్పుల రమేష్, కలేలపల్లి రాజు, చాంద్‌పాషా, జెరినా, శనగ లక్ష్మణ్, చారీ, చంద్రకళ, సుబ్బారెడ్డి, సత్యనారాయణ, కుమార్, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కారంకై పాఠశాలలు, కాలేజీల బంద్ విజయవంతం

*సుజాతనగర్, జూలై 12 - ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కాలేజీలు బంద్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సుజాతనగర్ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేట్ ఫీజులు దందా కొనసాగుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం చర్యలు తీసుకోలేదని, మంత్రులు ఉప సంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్టు బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లుగా ఉందని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూనిఫాం ఇవ్వలేదని, కొన్ని టైటిల్స్ పాఠ్య పుస్తకాలు పంపలేదని, చదువు చెప్పే టీచర్లు లేరని, పారిశుధ్య కార్మికులు కూడా లేరని, అనేక సమస్యలతో పాఠశాలలు విలయతాండవం చేస్తున్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ శ్రీకాంత్, పృద్వీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్ నాయకులు

*జూలూరుపాడు, జూలై 12 - ప్రభాతవార్త:*

రైతుల పట్ల రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు దిష్టిబొమ్మ దహనం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్ మాట్లాడుతూ... తెలంగాణ రైతులకు 24 గంటల కరెంట్ ఎందుకు, మూడు గంటలు కరెంట్ చాలు అన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా జూలూరుపాడు మండలం కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయం నుంచి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి విద్యుత్ కార్యాలయం ఎదుట దిష్టిబొమ్మను దహనం చేశారు. సన్న చిన్నకారు రైతులపై రేవంత్‌రెడ్డి విద్వేషం చూపుతున్నారన్నారు. తెలంగాణకు ప్రమాదంగా కాంగ్రెస్ పార్టీ దాపురించిందని దుయ్యబట్టారు. ప్రజా ప్రతినిధులు, మండల నాయకఉలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఇవ్వకుండా రైతులను కష్టపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే

**- రైవంత్‌రెడ్డి ప్రకటనపై ఆగ్రహం**

**- బీఆర్ఎస్ కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ పోతురాజు రవి**

*కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త:*

ఉచిత కరెంట్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను కొత్తగూడెం బీఆర్ఎస్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ పోతురాజురవి తప్పుబట్టారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు అనిపిస్తుందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలు



కలకలం రేపుతున్నాయని, విద్యుత్ మూడు గంటలు చాలన్న రేవంత్ వ్యాఖనయలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ రేపు తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చిందని అన్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జక్కం సందీప్, సునీల్, షారూఖ్, మధు, అశోక్, సుమంత్, రవి, అఖిల్, శివ, పవన్, సాయి, హరీష్, కుమార్, నరేష్‌లు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త:

ఈవీఎం, వీవీప్యాట్ గోదాం వద్ద నిఘా కొనసాగించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ తెలిపారు. బుధవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలోని వీవీప్యాట్, ఈవీఎం గోడౌన్‌ను ఆయన తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా గోదాం సీలు, సీసీ కెమేరాలు, వీవీప్యాట్‌లు , ఈవీఎంలు తనిఖీ చేశారు. తనిఖీ రిజిష్టర్‌లో సంతకం చేశారు. గోదాం వద్ద చేపట్టిన రక్షణ ఏర్పాట్లను తనిఖీ చేసి నివేదిక పంపనన్నట్లు తెలిపారు. ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నుంచి సాంబశివ నాయక్, సీపీఐ నుంచి సత్యనారాయణ, బీజేపీ నుంచి లక్ష్మణ్



అగర్వాల్, బీఎస్పీ నుంచి కల్యాణ్, రాహుల్, సీపీఎం నుంచి సలీం, కాంగ్రెస్ నుంచి సంతోష్‌కుమార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

జూలూరుపాడు, జూలై 12 - ప్రభాతవార్త:



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యార్థి సంస్థల బంద్ విజయంతం అయింది. జూలూరుపాడు మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, రూ.5 వేల కోట్ల రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వకుండా ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని రెగ్యులర్ ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు చాంద్ పాషా, గుగులోత్ వంశీ, జమియశ్వంత్, అఖిల్, సిద్దు, పసుపులేటి పవన్, మహేష్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

పాల్వంచ, జూలై 12 - ప్రభాతవార్త:




పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఎమ్మెల్యే వనమా ఆధ్వర్యంలో పాల్వంచలో ఆందోళనలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఉచిత విద్యుత్‌పై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పాల్వంచలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం పాల్వంచ మండల పరిధిలోని పాండురంగాపురం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పూల విశ్వనాథం నాయకత్వంలో నిరసన ప్రదర్శన చేసి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్వాల శ్రీనివాసరావు, మల్లెల శ్రీరాంమూర్తి, మహిపతి రామలింగం, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, సర్పంచ్‌లు అజ్మీరా జగదీష్, కొమరం రాణి, భూక్యా రమేష్, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ హరిబాబు సేవలు ఆదర్శనీయం

**-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు**

**-మణుగూరు బాలవెలుగు విద్యార్థులకు బియ్యం, ఆర్థిక సహాయం**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12 :



మణుగూరు లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని చార్టర్డ్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు సేవలు పలువురికి ఆదర్శనీయం అని మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం సంతోష్‌నగర్‌లో బాలవెలుగు పాఠశాల నందు నిర్వహించిన మణుగూరు లయన్స్ క్లబ్ చార్టర్డ్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొని బాలవెలుగు విద్యార్థులకు బియ్యం, స్పోర్ట్స్ కిట్, ఆర్థిక సహాయం తన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు, వివాహ వేడుకల్లో భాగంగా సామాజిక సేవా కార్య క్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకం అన్నారు. నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని ఇలాంటి సేవలు మరిన్ని నిర్వహించాలన్నారు. ప్రసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు, మీరాహుస్సేన్, అడబాల నాగేశ్వరరావు, ఎ.చంద్రమోహన్, బి.వెంకటేశ్వరరావు, ఎం.నాగేశ్వరరావు, డి.పిచ్చేశ్వరరావు, బాలవెలుగు నిర్వహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు ఇప్పించాలి

**-ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో డీసీహెచ్‌ఎస్‌కు వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12 :



మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో బుధవారం డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎప్‌టీయూ జిల్లా నాయకులు గౌస్, వెంకటేశ్వర్లు, తిరుమలరావు, కేదారి, సమ్మక్క, దుర్గాభవానీ, మమత, నాగలక్ష్మి, జోత్స్న, సరోజనీ, జానకి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ యువజన విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ పాయం ప్రవీన్‌కుమార్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12 :



పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రసిడెంట్‌గా పాయం ప్రవీన్‌కుమార్‌ను నియమించినట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం ప్రకటించారు. దీంతో పాటు మణుగూరు మండల యువజన విభాగం వర్కింగ్ ప్రసిడెంట్లుగా జి.సృజన్, చరణ్‌లను నియమించినట్లు ఆయన తెలిపారు.




## రామగుండం సింగరేణి మెడికల్ కాలేజీలో ధరఖాస్తుకు చివరి గడువు ఈనెల 14వ తేదీ

కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు రామగుండంలో ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజీ (సింగరేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో సింగరేనికి ప్రత్యేకించిన 5 శాతం రిజర్వేషన్ కోటా 7 సీట్లు పొందడం కోసం సింగరేణి ఉద్యోగులు, అధికారుల పిల్లలు ఈ నెల 14వ తేదీ సాయంత్రం లోగా ధరఖాస్తులు చేసుకోవాలని జీఎం హెచ్‌ఆర్‌డీ వెంకటేశ్వరరావు తెలిపారు. పిల్లలకు కేటాయించిన సీట్ల కోసం ధరఖాస్తు చేసుకునే పూర్తి వివరాలు సింగరేని వెబ్‌సైట్‌లో ఉంటాయని చెప్పారు.

## ఓవర్‌హెడ్ ట్యాంకును పరిశీలించిన రజాక్

కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త:



మండలంలోని గౌతంపూర్ కాలనీ వాసులకు నీటి సరఫరా అయ్యే నీళ్ల హెడ్ ట్యాంకు పరిసర ప్రాంతంలో టీబీజీకెస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్ సివిల్ ఉద్యోగులతో కలిసి పరిశీలించారు. గౌతంపూర్ ట్యాంకు వద్ద అవసరమైన మౌలిక వసతులు అవసరమని సివిల్ ఉదోనయగులు, పంపు, వాల్ ఆపరేటర్లు తెలియజేశారు. ట్యాంకు చుట్టూ ప్రహరీగోడ ఏర్పాటు చేయాలని, ట్యాంకుపైన సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, ట్యాంకు చుట్టూ లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ పిట్ సెక్రటరీ శనిగరపు కుమార్, నిమ్మల రాజేశ్వరరావు, లెనిన్‌బాబు, మంగ రమేష్, కొమరయ్య, దశరథ, ఏడుకొండలు, భానుకమల్, విజయ్, రాజు, రమేష్, ఇబ్రహీం, దుర్కి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ

చుంచుపల్లి, జూలై 12 - ప్రభాతవార్త:



మండలంలోని బదావత్ తండా ఎన్‌కేనగర్ పంచాయతీలో ఎంపీపీ నిధులు రూ.13 లక్షల వ్యయంతో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎంపీపీ బదావత్ శాంతి, జెడ్పీ వైస్ చైర్మన్‌కంచర్ల చంద్రశేఖర్‌రావులు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బదావత్ సుగుణ, సీడీపీవో లెనీనా, వార్డు మెంబర్ పోతోజు శారదా, బాబు ప్రసాద్, రాజేశ్వరరావు, రెడ్డి, వెంకట్రావ్, బీఆర్ఎస్‌వీ కో ఆర్డినేటర్ అనుదీప్, రాంజీ, తొగరు రాజశేఖర్, వెంకటలక్ష్మీలు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రం అందజేసిన జీఎం పర్సనల్ బసవయ్య

కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ కొత్తగూడెం హెడ్డాఫీస్‌లో జీఎం పర్సనల్ కే.బసవయ్య కారుణ్య నియామక పత్రం అందించారు. ఈఆర్‌పీ డిపార్ట్‌మెంట్‌లో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తూ మరణించిన ఎల్లబోయిన సమ్మయ్య కుమారుడు హిమవంత్ కు కారుణ్య నియామకం కింద నియామక పత్రాన్ని అందించారు. ఉద్యోగం పొందిన వారు నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం సాధించడం గొప్ప అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, సీనియర్ పీవో సుశీల్ కుమార్, వెల్ఫేర్ పీఏ వరప్రసాద్, సీనియర్ అసిస్టెంట్‌లు స్వప్ననీల్, అజీజ్‌లు పాల్గొన్నారు.

# ఆర్గనైజర్ల వలలో అన్నదాత



### న్యాయం చేయాలని వేడుకుంటున్న రైతులు

### విత్తనోత్పత్తి వరిసాగులో కనీస నిబంధనలు పాటించని కంపెనీలు

### విత్తన సాగులో అన్నీ లోసుగులే

### ఒప్పంద పత్రాలు లేకుండానే సేద్యం

### గట్టిగా అడిగిన రైతులకు ఆర్గనైజర్ల నుంచి బెదిరింపులు

**కరకగూడెం,ప్రభాతవార్త:**

మారుమూల ఏజేన్సీ గ్రామాల్లో కొనసాగుతున్న విత్తనోత్పత్తి (ఆడ,మగ) వరిసాగులో నకీలీ విత్తనాల దంధా కొనసాగుతోంది.ధాన్యాన్ని ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తామని నమ్మపలికిన పలు కంపెనీల విత్తనాలను ఆర్గనైజర్లు రైతులకు అంట గడుతున్నారు.ఒక్కో గ్రామంలో కొంతమంది ఆర్గనైజర్లుగా కొనసాగుతూ రైతుల పాలిట శాపంగా మారారు.ఫలితంగా వారిమాటల్లో పడి రైతులు మోసపోయారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో ఈ ఘటన చోటుచేసుకుంది.అనంతారం పంచాయతీలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు వరివిత్తనం ఆర్గనైజర్ చేసిన మోసానికి ఆర్థికంగా నష్టపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఆరు నెలల క్రితం చొప్పాల,అనంతారం,కొత్తూరు,చొప్పాల,ముత్తారం గ్రామాలకు చెందిన 60 మంది రైతులు (బెయర్,సింజంట) అనే సంస్థలకు చెందిన ఆడ,మగ వరివిత్తనాలు సాగుచేయమని సీడ్ ఆర్గనైజర్లు ప్రొత్సహించి ఎకరాకు 17 నుంచి 20 క్వింటాలు పంట దిగుబడి అవుతుందని రైతులను నమ్మబలికారు.అయితే ఆర్గనైజర్ల మాటలు నమ్మి సాగు రైతులకు ఎకరాకు 5 క్వింటాలు కూడా దిగుబడి రాక పోవడంతో రైతులు ఆర్గనైజర్స్‌పై ఎదురుతిరుగారు.దీంతో ఆగ్రహించిన ఆర్గనైజర్ గతంలోనే రైతుల వద్ద తీసుకున్న చెక్కులను సాకుగా చూపిస్తూ రైతులపై పోలీస్‌కేసులు పెడతామని బెదిరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంటవేయక ముందే రైతుల వద్ద నుంచి ఖాళీ చెక్కులు తీకున్నారని,రైతులకు డబ్బులు చెల్లించకుండా వరిధాన్యం తీసుకెళ్లారు,ఇప్పుడేమో కంపెనీవారికి రైతులు అప్పు ఉన్నారని అంటున్నారని వాపోతున్నారు,అప్పుడేమో పంటకు ఇస్సూరెన్స్ ఉందని దిగుబడి రాక పోతే ఎకరాకు 60 వేల రూపాయలు ఇస్తామని నమ్మించి ఇప్పుడు నట్టేట ముంచారని,క్వింటాధాన్యం బస్తాకు 10 కేజీలు తరుగుతీస్తు రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారు.పంట పెట్టుబడికి అప్పుతెచ్చామని అప్పు ఇచ్చినవారు అడుగుతున్నారని ఆర్గనైజర్ల చేతిలో దారుణంగా మోసపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉన్నతాధికారులు స్పందించి సంభందిత వ్యక్తులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

### రైతులు అగ్రిమెంటు చేసుకోవాలి

### వ్యవసాయ అధికారి చటర్జీ కరకగూడెం



విత్తనోత్పత్తి కోసం వరిసాగు చేయిస్తున్న కంపెనీలతో రైతులు పంటకు ముందే అగ్రిమెంటు చేసుకోవాలి. లేదంటే రైతులు నష్టపోతారు.పంట దిగుబడిలో తేడాలు వచ్చినా,ఇతర సమస్యలు ఎదురైనా అగ్రిమెంటు ఉంటేనే రైతులకు న్యాయం జరుగుతంది.విత్తనోత్పత్తి వరిసాగుపై ఆసక్తి ఉన్న రైతులు అనుమతులు పొందిన మంచి కంపేనీలను ఎంచుకోవాలి.ఆర్గనైజర్లు అనుమతి లేకుండా విత్తనాలు ఎరువులు,పురుగుమందులు విక్రయించకూడదు..

### 20 క్వింటాలు దిగుబడి వస్తుందన్నారు

### పసునూరి అంజయ్య అనంతారం రైతు



నాపేరు పసునూరి అంజయ్య నేను విత్తనోత్పత్తి (ఆడ,మగ) వరిసాగును గతమూడు సంవత్సరాల నుండి పండిస్తున్నాను. ప్రతి సంవత్సరం నష్టమే వస్తుంది,ప్రతి సంవత్సరం ఆర్గనైజర్ చేతిలో మోసపోతున్నాను. నాతోపాటు చాల మంది మోసపోయారు.ఎప్పటికప్పుడు ఇది కొత్తరకం విత్తనం ఈసారి ఖచ్చితంగా 20 క్వింటాలు దిగుబడి వస్తుందని మాయమాటలు చెప్పినన్ను అప్పులపాలు చేశాడు.ఆధికారులు న్యాయం చేయాలి అని కోరుతున్నాను..

### ఎకరాకు 60 వేలు నష్టపరిహారం ఇస్తామన్నారు.

### బెజవాడ రాములు ముత్తాపురం రైతు



నాపేరు బెజవాడ రాములు. నేను మేల్,ఫిమేల్ 4 సంవత్సరాల నుండి సాగు చేస్తున్నాను. సంభందిత ఆర్గనైజర్‌కు ఎపటికప్పుడు దాన్యం ఇస్తున్నాను. మా ముందు తూకం వేయడం లేదు. కంపెనీకి వెళ్లిన తరువాత తూకం వేస్తారని చెబుతన్నారు. నాదగ్గర ముందే బాండ్ పేపర్ మీద సంతకం చేయించుకున్నారు. నేను అప్పును చెల్లించక పోతే పోలీస్‌కేసులు పడతామని బెదిరిస్తున్నారు.సంభందిత అధికారులు న్యాయం చేయాలని మనవి చేసుకుంటున్నాను.



## ఏరియా జీఎంకు ఘన సన్మానం

**కొత్తగూడెం, జూలై 12 – ప్రభాతవార్త:**

నూతనంగా ఏరియా జీఎంగా బాధ్యతలు స్వీకరించిన శాలెంరాజును ఆర్‌సీహెచ్‌పీ కొత్తగూడెంలో ఘనంగా పుష్పగుచ్చంతో, శాలువతో సన్మానించారు. ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ పొందనున్న జీఎం స్వామినాయుడుకు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. జనవరి నెలలో సింగరేణి వ్యాప్తంగా అత్యధికంగా బొగ్గు డిస్పాచ్ చేసినందుకు గాను లక్ష రూపాయల బహుమతిని ఆర్‌సీహోచ్‌పీ ఇవ్వడం జరిగింది. ఈ లక్ష రూపాయల అమౌంట్‌తో ఆర్‌సీహెచ్‌పీలో పనిచేస్తున్న అందరూ ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు కొని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీహెచ్‌పీ డీజీఎం వెంకటేశ్వర్లు, ఏజీఎం రఘురామిరెడ్డి, ఏజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, అజ్మీరా శ్రీనివాస్, జే.లింగా, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ వ్యతిరేకి కాంగ్రెస్‌పార్టీ

**పినపాక,జులై12,ప్రభాతవార్త.**



తెలంగాణ వ్యాప్తంగా రైతుల అభివృద్ధికోసం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధికి మోకాలడ్డుతున్నారని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి ఆరోపించారు.రేవంత్‌రెడ్డి తానా సభల్లో ప్రవాసభారతీయులతో మాట్లాడుతూ రైతులకు మూడుగంటలు కరెంటు ఇవ్వడమే ఎక్కువ అని వ్యాఖ్యానించడంపై మండిపడ్డ బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు,స్థానిక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాలమేరకు పార్టీశ్రేణులు బుధవారం ఏడూళ్ళబయ్యారం క్రాస్‌రోడ్డులో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా పగడాల మాట్లాడుతూ ప్రజావ్యతిరేక కాంగ్రెస్‌కు రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందిస్తున్న కరెంటుకు రేవంత్‌రెడ్డి వ్యతిరేకమా అని ప్రశ్నించారు.ధరణి పోర్టల్‌పై రేవంత్‌రెడ్డి మాట్లాడటం అర్ధరహితమని,ధరణి ద్వారానే రైతులు ఎకరానికి సంవత్సరానికి 10వేల రూపాయలు పెట్టుబడి సాయం పొందుతున్నారని,అకాల మరణంసంభవిస్తే ఐదులక్షల రూపాయల బీమా మృతుని కుటుంబసభ్యులకు అందుతున్నట్లు తెలిపారు.ఈ కార యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ,ఆత్మకమిటి చైర్మన్ పొనుగోటి భద్రయ్య,సహకారసంఘం అధ్యక్ష,ఉపాధ్యక్షులు రవిశేఖర్,బత్తుల వెంకటరెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరెడ్డి,ఎంపీటీసీ కాయం శేఖర్,పార్టీ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు,కొండేరు రాము,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు,స్థానిక ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన

**అశ్వాపురం,జులై12, ప్రభాతవార్త.**

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం గత ఏడురోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు బుధవారం అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చేవరకు సమ్మె విరమించేదిలేదని భీష్మించుకు కూర్చున్నారు. మండలంలోని 24 పంచాయతీల కార్మికులు సమ్మెబాట పట్టడంతో పల్లెల్లో పారిశుధ్యం పడకవేయడంతోపాటు వర్షాలు కురుస్తుండటంతో ఎలాంటి రోగాలు దాపురిస్తాయోనని పల్లెప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మండలప్రజలు కోరుతున్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెకు బీజేపీ మద్దతు

**అశ్వాపురం,జులై12, ప్రభాతవార్త**



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం గత ఏడురోజులుగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు భారతీయ జనతా పార్టీ మండలకమిటి సంపూర్ణ మద్దతు తెలిపింది.బుధవారం పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు,అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ కమిటిసభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీ కార్మికుల సేవ ముఖ్యమైనదని, కేసీఆర్ మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి జీఓ నెంబర్ 51ను సవరించి పంచాయతీ కార్మికుల సమస్యలను బీఆర్‌ఎస్ పభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్య క్షులు తాటిపాముల ఐలయ్య, మండల కార్యదర్శి కోలా భాస్కర్,ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు,సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మా సుధాకర్‌రెడ్డి, పసునూరి సురేష్ పాల్గొన్నారు.

## బాధితురాలి వైద్యచికిత్సకు గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థికసాయం

**అశ్వాపురం,జులై12,ప్రభాతవార్త.**



మండలపరిధిలోని కళ్యాణపురం పంచాయతీకిచెందిన బి స్రవంతి ఎడమచేతి మణికట్టు వంకరతో బాధపడుతోంది. శస్త్రచికిత్సకు ఆర్థికస్తోమత లేక తిరుపతిలోని బర్డ్ హాస్పిటల్‌లో సంప్రదించగా ఆమెకు ఉచితంగా శస్త్రచికిత్స చేసేందుకు వైద్యులు అంగీకరించారు.అక్కడికి వెళ్ళడానికి చార్జీలకు,ఇతర ఖర్చులకు ఆమె గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్‌ను ఆశ్రయించగా స్పందించిన సభ్యులు బుధవారం ఆమెకు 15వేల రూపాయల నగదు అందజేశారు. నగదు అందజేసినవారిలో ఫౌండేషన్‌సభ్యులు కె సోమయ్య,ఇ నారాయణరాజు వున్నారు.

# కాంగ్రెస్ పార్టీ బుద్ధి బయటపడింది

**- రైతుల పట్ల రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు బీఆర్ఎస్ తీవ్ర ఖండన**
**- జాతీయ రహదారిపై రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం**
**- పాల్గొన్న జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు**

చుంచుపల్లి, జూలై 12 – ప్రభాతవార్త: తమకు అధికారం ఇస్తే రైతులకు, ప్రజలకు న్యాయం చేస్తామని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని బీరాలు పలికే నాయకుల బుద్ధి బట్టబయలైంది. కాంగ్రెస్ పార్టీకి రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో తెలిసిపోయిందని, రైతులకు మూడు కరెంట్ సరిపోతుందని, 24 గంటల కరెంట్ ఎందుకని అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి తీరుపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. మండలంలోని పెనగడపల గ్రామంలో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,



రాష్ట్ర మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో రేవంత్ దిష్టిబొమ్మతో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఉచిత కరెంట్ ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం హామీ ఇచ్చారని, కనీసం రెండు గంటలైనా నాణ్యమైన కరెంట్‌ను ఇవ్వలేకపోయిందని ఆరోపించారు. వేలాది మంది రైతుల ఆత్మహత్యకు కారణమైన కాంగ్రెస్ పార్టీ మరలా అధికారంలోకి వస్తే రైతులకు న్యాయం చేస్తామని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. రైతులకు, ప్రజలకు ఏం చేసిందో చెప్పి ఎన్నికల ప్రచారానికి రావాలంటూ ఆయన సవాల్ విసిరారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రోజుకు 24 గంటల కరెంట్‌ను ఉచితంగా ఇచ్చి దేశంలోనే నంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ నిలిపారని, రైతును రాజును చేశారన్నారు. పెట్టుబడుల కోసం రైతులు కుదేలవకుండా, ఒక్క ఎకరం కూడా బీడుగా మారకుండా ఉండేందుకు రైతుబంధు సాయాన్ని రెండు దఫాలుగా రైతులకు అందిస్తూ వారిని మరింత ఆదుకుంటున్నారని అన్నారు. మళ్లీ రైతుల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోందని, ప్రజలు ఆలోచించాలని, కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలని అనానరరు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, ఉమర్, సర్పంచ్‌లు కళావతి, జగదాంబ, అచ్చా నాగరాజు, కరుణాకర్, అనుదీప్, రాజేంద్రప్రసాద్, బోడ గణేష్, పరమేష్; అజీజ్‌ఖాన్, బుచ్చయ్య, సాగర్, పరమేష్, శ్రీనివాస్, అంజద్, తొగరు రాజశేఖర్, బండి రాజుగౌడ్, దిడ్డి రామన్, పెద్దపల్లి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.






## శ్రీధర్‌కు ఘన నివాళులు అర్పించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మానుకొండ రాధాకిషోర్ ద్వితీయ కుమారుడు మానుకొండ శ్రీధర్ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం తెలిపారు. బుధవారం బలపేటలోని వారి నివాసంకు వెళ్లి శ్రీధర్ చిత్రపటానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీధర్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అతి చిన్న వయసులో గుండె నొప్పితో మృతి చెందడం బాధాకరమని ఒదార్చారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈడీని సన్మానించిన పేరం



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ఎన్నికైన కర్లపూడి నవీన్ బాబును బుధవారం మర్యాదపూర్వకంగా పేరం పుల్లయ్య కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆల్ ఇండియా మాల మహానాడు తలారి రాజశేఖర్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఐటీడీఏ పీఓ వైఖరి సరైంది కాదు

**-రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవి**

భద్రాచలం ప్రభాతవార్త: రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు పసుల రవి ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ పలువురు ఆదివాసీలు, దళిత ప్రజలతో ఐటీడీఏ పీఓకు వినతిపత్రం అందించేందుకు బుధవారం రావడం జరిగిందని, మూడు గంటలు పాటు పీఓ అపాయింట్మెంట్ కోసం ఎదురుచూసిన పిలవకుండా కూర్చోబెట్టడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. పీఓ బైటికి వచ్చే సమయంలో వెళ్లి కలువగా నాకు చాలా పనులు ఉన్నాయి. మీ ఇష్టం వచ్చింది చేసుకోండని అని వివక్షత పూరిత సమాధానం ఇచ్చి వెళ్లిపోవడం ప్రజలను అవమానపరచడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి బాధ్యతారహితమైన ప్రాజెక్టు అధికారి వలన ఆదివాసీలకు, గిరిజనులకు ఎటువంటి మేలు జరగదని ఆయన అన్నారు. తక్షణమే ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని తొలగించి ప్రాజెక్టు అధికారిగా గిరిజనున్ని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్నేహలత, రాష్ట్ర మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవరావు, ఆలస్యం వీరన్, వేణుగోపాల్ యాదవ్, చిరంజీవి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి



**-జిల్లా వైద్యశాఖ అధికారిని జేఎల్‌వి శిరీష**

భద్రాచలం ప్రభాతవార్త: గోదావరి వరదలు వచ్చే సూచనలు ఉన్నందున గిరిజన గ్రామాలలోని ముంపునకు గురి అయ్యే గిరిజన గ్రామాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి, ప్రత్యేక వైద్య చికిత్సలు చేయాలని అదనపు, జిల్లా వైద్యశాఖ అధికారిని జేఎల్‌వి శిరీష డాక్టర్లకు సూచించారు. బుధవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఏజెన్సీ ఏరియాలోని పీహెచ్సీ డాక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భద్రాచలంలోని గోదావరి పరివాహక ప్రాంతాలలోని ముంపుకు గురి అయ్యే గ్రామాలలో గోదావరి వరదలు మొదటి ప్రమాద హెచ్చరిక వెలువడిన వెంటనే మీ పరిధిలోని గ్రామాలలో కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, ప్రసవం అయ్యేవరకు వైద్య పరీక్షలు చేస్తూ ఉండాలని, అలాగే వారి వెంట వచ్చే కుటుంబాలలోని సభ్యులకు వసతి కల్పించాలని అన్నారు. వర్షాకాలంలో గ్రామాలలో విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరిస్తూ ఉంటాయని, ఎవరైనా పాముకాటుకు గాని, ఇతర విషపూరితమైన కీటకాల గాని గురి అయితే వెంటనే వైద్యం చేయాలని, అలాగే వాటికి సంబంధించిన మందులు కూడా అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి పిహెచ్సిలో తగినన్ని మందులు నిలువ ఉంచుకోవాలని, అలాగే వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు డయేరియా, వాంతులు, విరోచనాలు ప్రబలే అవకాశం ఉన్నందున వాటికి సంబంధించిన మందులు కూడా సంబంధిత డాక్టర్లు వారి పరిధిలోని పీహెచ్సీలలో నిలువ ఉంచుకోవాలని అన్నారు. డాక్టర్లు వారి పరిధిలోని పీహెచ్సీలలో నిలువ ఉంచుకోవాలని అన్నారు.

డాక్టర్లు వైద్య సిబ్బంది అందరూ గోదావరి వరదలు వచ్చి తగ్గేవరకు వారి వారి హెడ్ క్వార్టర్లలో ఉండాలని, 24 గంటలు ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఉండాలని అన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలలోని గిరిజనులకు సీజనల్ వ్యాధులపై సంబంధిత డాక్టర్లు వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి ఎవరికి ఇబ్బందులు కలగకుండా సేవలు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మెడికల్ ప్రోగ్రాం అధికారి బాలాజీ నాయక్, డాక్టర్లు స్పందన, మణికంఠ, పర్తియా నాయక్, వైద్య ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాసంస్థల బంద్ విజయవంతం

**-విద్యారంగ సమస్యల పరిష్కారంకై ప్రభుత్వం కృషి చేయాలి**



భద్రాచలం ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వామ పక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా భద్రాచలం డివిజన్ వామ పక్ష విద్యార్థి సంఘాల నాయకులు బంద్‌ను సంపూర్ణంగా విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు మారెడ్డి గణేష్, సంద్ర భూపేందర్, శివలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 ఏళ్ల పూర్తి అయ్యినప్పటికీ విద్యారంగాన్ని కానీ విద్యారంగ సమస్యలను గాని ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం పద్ధతి సరికాదని వారు అన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించాలని సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు మిస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అలానే చర్ల మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, భద్రాచలం కేంద్రంగా గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని అలాగే భద్రాచలం కేంద్రంగా గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని అలానే గోదావరి ముంపుకు గురవుతున్న విద్యా సంస్థలకు ప్రత్యామ్నాయం చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, లేనియెడల రాబోయే రోజుల్లో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి మెడలు వంచేలా ఉద్యమిస్తామని తెలి పారు. కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

**-మణుగూరులో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12 :*

రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అంశంపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని కేవీ 33/11 సబ్ స్టేషన్ వద్ద నిరసన ఆందోళన నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ రైతులకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి అన్నారు. తక్షణమే తాను చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం



చెప్పాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3 గంటలు కరెంట్ మాత్రమే ఇస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ లేక వ్యవసాయ మోటార్లు కాలిపోయి రైతులు చనిపోయారన్నారు. పంటలు పండక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక రేవంత్‌రెడ్డి ఇలా వ్యాఖ్యలు చేస్తున్నారని రైతుల జోలికి వస్తే ఊరుకునేది లేదని ఖబర్దార్ రేవంత్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, యాదగిరిగౌడ్, తుంగల చంద్రకళ, వట్టం రాంబాబు, కీసర శ్రీనివాసరెడ్డి, నవీన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

**-ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చిరువ్యాపారులకు,ఆటో డ్రైవర్లకు అవగాహన**

**-సిఐ.ముత్యం రమేష్,మున్సిపల్ కమీషనర్ ఉమామహేశ్వర్‌రావు**

*మణుగూరు క్రైమ్,జూలై 12 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రదాన రహదారి సురక్షా బస్టాండ్ నుంచి తెలంగాణ చౌరస్తా,అంబేడ్కర్ సెంటర్ వరకు ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరువ్యాపారులను మణుగూరు సిఐ.ముత్యం రమేష్,ఎస్సై పురుషోత్తంలతో పాటు మున్సిపల్ కమీషనర్ ఉమామహేశ్వర్‌రావు బుధవారం పరిశీలించారు. వాహనదారులకు,పాదాచారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ వ్యాపారాలు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. రహదారికి ఇరువైపులా ఉన్న వైట్ మార్క్‌న్ దాటి వాహనాలను పార్కింగ్ చేయరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. తోపుడు బండ్లు రోడ్లపై అడ్డంగా పెట్టి వ్యాపారాలు చేస్తుడటంతో ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ.. పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మున్సిపాలిటీ అధికారులు,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులందరికి వర్తింపజేసేలా చర్యలు చేపట్టాలి

*మణుగూరు రూరల్,జూలై 12 ప్రభాతవార్త:*

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మణుగూరు పార్టీకార్యాలయంలో బి.వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. రాజకీయ వ్యక్తుల జోక్యం లేకుండా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. దళిత బంధు రెండో విడత కార్యక్రమంలో అర్హులైన ప్రతి నిరుపేదకు అందేలా చూడాలన్నారు. అదేవిధంగా బీసి రుణాలు అందరికి వచ్చేలా చూడాలని,గృహలక్ష్మీ పథకం నిజమైన లబ్దిదారులను ప్రభుత్వం,అదికారులు గుర్తించాలన్నారు. నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని,అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని అధికారులను కోరారు. ప్రలోభాలకు గురికావద్దని.. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త శ్రమించాలన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి సిపిఐ ఎంతో కృషి చేసిందని ఈ సందర్బంగా ఆయన గుర్తు చేశారు.ఈ సమావేశంలో మున్నాలక్ష్మీకుమారి,జంగం మోహన్‌రావు,దుర్గ్యాల సుదాకర్,తోట రమేష్,అక్కినరసింహరావు,కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం

**రైతులను మోసం చేస్తున్న బీఆర్ఎస్**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



24 గంటలు ఉచిత విద్యుత్ పేరుతో రైతులను బీఆర్ఎస్ మోసం చేస్తుందని కరకగూడెం కాంగ్రెస్‌పార్టీ మండల అద్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు.బుధవారం టిపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు డీసీసీ అద్యక్షులు,భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య పిలుపు మేరకు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరిస్తూ బీఆర్ఎస్‌పార్టీ చేసిన దుష్ప్రచారాన్ని కండిస్తూ మండల కాంగ్రెస్‌పార్టీ ఆద్వర్యంలో కరకగూడెం విద్యుత్ కేంద్రం వద్ద కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి,నిరసన వ్యక్తం చేశారు. బట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, అనంతారం ఉపసర్పంచ్ సత్యనారాయణ,నాగబండి వెంకటేశ్వర్లు,చందా వెంకటరత్తమ్మ, యర్రా సురేష్,కోరగట్ల విశ్వనాధం పాల్గొన్నారు.

## బీటీపీఎస్‌లో ఎస్‌పీఎఫ్ హాస్టల్ భవన్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12 :*

మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ బీటీపీఎస్ నందు నూతనంగా నిర్మించిన ఎస్‌పీఎఫ్ భవనంను ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం ప్రారంభించారు. తొలుత బీటీపీఎస్ సీఈ బిచ్చన్న ఆధ్వర్యంలో అధికారులు ప్రభుత్వ విప్ రేగాకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, జెన్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా బోగస్

**-పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం**

**-మణుగూరులో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12 :*



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా అనేది బోగస్ అని, రైతులకు త్రీఫేస్ విద్యుత్ రాష్ట్రంలో ఎక్కడా ఇస్తున్నారో నిరూపించాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోమణుగూరు పట్టణంలోని కేవీ 33/11 సబ్ స్టేషన్ వద్ద టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కేసీఆర్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సంస్థలను సుమారు రూ.60 కోట్ల అప్పుల్లో ముంచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అనర్హత వేటుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే సత్యగ్రహ దీక్షను నీరుగార్చేందుకు గాను బీజేపీ పార్టీతో కలిసి రాజకీయ కుట్రలో భాగంగా బీఆర్ఎస్ ఉచిత విద్యుత్ అంశం తెరపైకి తెచ్చిందన్నారు. సింగిల్ ఫేస్ విద్యుత్ మాత్రమే ఇస్తుందని, రైతులకు కావాల్సింది త్రీ ఫేస్ విద్యత్ అవసరం అన్నారు. నాడు రైతులకు తొమ్మిది గంటలు విద్యుత్ అందించిన ఘనత, సబ్సీడీపై వ్యవసాయ పనిముట్లు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఈ కార్యక్రమంలో కాటిబోయిన నాగేశ్వరరావు, గాదెకేశవ్‌రెడ్డి, బట్ట విజయ్‌గాంధీ, పీరినాకి నవీన్, బిక్షమయ్య, అవుల సర్వేశ్వర్‌రావు, కేవీ రావు, పుచ్చకాయల శంకర్, కనకయ్య, బాజీ, ఎంకేఎం రాజు, సుబ్బారెడ్డి, పి.రాజు, రాములు, సాంబశివరావు, రాము, వేణు, సౌజన్య, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం డిస్ట్రిక్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ టీ షర్టులను ఆవిష్కరించిన కలెక్టర్

*ఖమ్మం ప్రభాతవార్త :*



ఖమ్మం నూతన కలెక్టరేట్ భవనంలో కలెక్టర్ గౌతమ్ బుధవారం ఖమ్మం డిస్ట్రిక్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్‌కు సంబంధించిన టీషర్టులను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తలసేమియా వ్యాధి గురించి అవగాహన కల్పిస్తున్న ల్యాబ్ యూనియన్ సభ్యులను అభినందించారు. ఖమ్మం డిస్ట్రిక్ ల్యాబ్ అసోయేషిన్ ప్రెసిడెంట్ గుండెపోగు నరేష్, వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్, క్రాంతి, కుమార్, వంకాయల నవీన్, లవ్‌కుమార్, సాయిపాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్సే



**దిష్టిబొమ్మ దహనం చేసి బీఆర్ఎస్ నిరసన**

**ఇల్లెందు, ప్రభాతవార్త :** రైతులకు కరెంటు ఇవ్వకుండా రైతులను గోస పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దేనని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇల్లెందులో బుధవారం దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ అని, రైతులే ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపుతో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ దిశా నిర్దేశంతో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని అందుకొరకే రైతులకు నిరంతరంగా విద్యుత్తు అందించడంతో పాటు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా వంటి దేశం గర్వించదగ్గ ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని కొనియాడారు. ఓర్వలేకనే మతి భ్రమించి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, మండల ఇన్‌ఛార్జి యలమద్ది రవి, మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, యూత్ ప్రెసిడెంట్ మెరుగు కార్తీక్, పలువురు ప్రజా ప్రతినిధులు, ఇల్లెందు పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్తు సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ ధర్నా



**ఇల్లెందు, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేస్తూ మాటలు వక్రీకరిస్తున్నారని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య అన్నారు. ఇల్లెందు విద్యుత్తు సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుదవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు పేరుతో రూ.వేల కోట్లు దోపిడీకి పాల్పడుతున్నారని, నిజంగా రైతులకు కేటాయించిన విద్యుత్తులో ఎటువంటి కోతలు లేకుండా 8 గంటలు విద్యుత్తు సరఫరా అందిస్తే రైతులకు నిజంగా మేలు చేసిన వారవుతారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్న మాటలను వక్రీకరించి దిష్టిబొమ్మలను దహనం చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపులో భాగంగా ఇల్లెందు మండలం సుభాష్‌నగర్ విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. నాణ్యమైన విద్యుత్తు 12 గంటలైనా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలే బీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మండల రాము, కాంగ్రెస్ నాయకులు దొడ్డా డానియేలు, గుడివాడ వీరభద్రం, సుదర్శన్‌కోరి, శారద, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఊరుగొండ ధనుంజయ్, నందకిశోర్, గుగులోత్ నాగార్జున, గుండా నరసింహారావు, ఆముదాల ప్రసాద్, రావూరి సతీష్, సుమిత్‌కోరి, ప్రసన్నకుమార్‌యాదవ్, కౌశిక్ పాల్గొన్నారు.

# సింగరేణి మెడికల్ కాలేజీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి సంస్థ రామగుండం ఏరియాలో ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కళాశాల (సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్)లో సింగరేణి సంస్థకి ప్రత్యేకించి ఐదు శాతం రిజర్వేషన్ కల్పించిందని ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలో మాట్లాడుతూ ఈ రిజర్వేషన్ కోటా కింద 7 సీట్లను సింగరేణి సంస్థకు కేటాయించారని తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం కొరకు ఉద్యోగుల పిల్లలు ఈనెల 14వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 4న సింగరేణి ఉద్యోగుల పిల్లలకు రామగుండం మెడికల్ కాలేజీలో 5 శాతం సీట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 75ను విడదల చేసిందని తెలిపారు. ఈసీట్లను జాతీయస్థాయిలో నీట్ పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఎంపిక చేస్తారని, దరఖాస్తు చేసుకున్న వారిలో అత్యుత్తమ ర్యాంకుతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ వర్తింపచేస్తూ, కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్స్ వారు సీట్లు కేటాయిస్తారని తెలిపారు. ఈ సీట్ల కోసం దరఖాస్తులు చేయదడలచిన ఉద్యోగులు సబంధిత గని, విభాగ అధిపతుల కార్యాలయంలో వారి పిల్లల యొక్క హాల్ టికెట్, ర్యాంకు కార్డు, జతపరిచి నిర్దేశించిన నమూనాలో ధృవీకరణ పత్రం తీసుకొని ఈనెల 14 లోపు జీఎం హెచ్ఆర్‌డి కార్పోరేట్ కార్యాలయం కొత్తగూడెంకు అందచేయాలని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని జీఎం సూచించారు.

# గిరిజనేతరులు ఏజెన్సీ హక్కులు కావాలనడం రాజ్యాంగ విరుద్ధం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు మండలంలోని కొందరు గిరిజనేతరులు ఏజెన్సీలోని హక్కులు కావాలని డిమాండ్ చేయడం రాజ్యాంగ విరుద్దమని, కొందరు స్వార్థ రాజకీయ నాయకులు వాళ్లకు ఉన్నటువంటి అక్రమ ఆస్తులను కాపాడుకోవడం కోసమేనని గిరిజన సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఇల్లెందు లోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో బుధవారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ గిరిజన, గిరిజనేతరుల మధ్య గ్రామాలలో గొడవలు సృష్టించి లబ్ది పొందాలని చూస్తున్నారని, కొందరు భూస్వాములు రెచగొట్టి వారి పార్టీలకు లబ్ది పొందాలని చేస్తున్నారని విమర్శించారు. ఐదో షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టం అమలులో ఉన్న ప్రాంతంలో గిరిజనేతరులు వలసలు వచ్చి ఇళ్లను నిర్మించుకొని వందల ఎకరాల భూములను ఆక్రమించుకొని తమ ప్రజలతో రాజకీయాలు చేస్తూ తమపై ఆదిపత్యం చేస్తూ తమ చట్టాలకు వ్యతిరేకంగా మాట్లాడటం సరైందరి కాదని హితవు పలికారు. అఖిలపక్ష రాజకీయ నాయకులు గిరిజనేతరులు కావడంతో గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా గిరిజనులకు వ్యతిరేకంగా వారి భావజాలాన్ని వ్యక్తపరివారని వీళ్లను ఆదివాసి ప్రాంతాల నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఈనెల 16న ఆదివారం ఆదివాసీ ప్రజాప్రతినిధులతో గ్రామ స్థాయి దొర, పటేల్‌తో ఆదివాసీ సంఘాల జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఉద్యమానికి ముందుకు తీసుకెళ్లడం కోసం నియోజకవర్గ స్థాయి ఆదివాసి సంఘాల జేఏసీని ఎన్నుకున్నారు. నియోజకవర్గ జేఏసీ కన్వీనర్‌గా ఈసం నరసింహారావు దొర, కో కన్వీనర్లుగా చింతా ఉపేందర్, వట్టం కన్నయ్య, సువర్ణపాక సత్యనారాయణ, చాపల రమేష్‌బాబు, ఈసాల రామచంద్రు, ముక్తి కృష్ణలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంఘాల రాష్ట్ర నాయకులు రమణాల లక్ష్మయ్య, ఈసం నరసింహారావు, వాగబోయిన చంద్రయ్య, చింతా ఉపేందర్, ఈసం కృష్ణ, కొట్టం కన్నయ్య, సువర్ణపాక శ్రీకాంత్, సువర్ణపాక ప్రభాకర్, దుర్గారావు వీరభద్రం, ముక్తి కృష్ణ, పెనక మంగయ్య, ఈసాల రామచంద్రు, ఈసాల సురేష్, గీతపల్లి ఎర్రయ్య, సువర్ణపాక సత్యనారాయణ, దనసరి రామ్మూర్తిలు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**టేకులపల్లి, ప్రభాతవార్త:** విద్యారంగా సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేటు విద్యా సంస్థలను బుధవారం ఎస్ఎఫ్ఐ, ప్రగతిశీల యువజన సంఘం, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యుల ఆధ్వర్యంలో పాఠశాలలను బంద్ చేశారు. తెలంగాణ ఏర్పడి 9సంవత్సరాలు పూర్తయినా విద్యారంగాన్ని బాగు చేయలేదని ఆరోపించారు. స్కూల్ స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నోముల భానుచందర్, కె.కిషోర్, వీరన్న, గణేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## పెద్దమ్మతల్లికి ఆషాఢమాస బోనాలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణంలోని కొత్తకాలనీకి చెందిన దండు సారయ్య (సారిక) ఆధ్వర్యంలో బుధవారం పెద్దమ్మతల్లి అమ్మవారికి ఆషాఢమాస బోనాలను సమర్పించారు. దండు సారయ్య బృందం నిర్వహిస్తున్న బోనాల వేడుకలో ఇల్లెందు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు. పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ బోనాలను అమ్మవారికి సమర్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఉద్యోగ విరమణ పొందిన జీఎంకు సన్మానం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** కొత్తగూడెం కార్పోరేట్ కార్యాలయంలో జీఎం (పీఅండ్‌పి) పనిచేసి జూన్ నెలలో ఉద్యోగ విరమణ పొందిన కె.కొండయ్యకు బుధవారం జీఎం కార్యాలయంలో జీఎం జాన్ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని, ఆయన సేవలు మరువలేనివని, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం (ఐఈడి) ఎం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ ప్రభాకరరావు, ప్రాజెక్టు అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డీజీఎం కె.విజయ్‌భాస్కర్, డీజీఎం వర్క్‌షాప్ విజయ్‌శేఖర్‌బాబు, ఎస్ఈ పర్చేజ్ దిలీప్‌కుమార్, డీజీఎం సర్వే బాలాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో పంచాయతీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, జిల్లా జేఏసీ కో కన్వీనర్ జటంగి వెంకన్నలు డిమాండ్ చేశారు. కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా ఏడో రోజు జేఏసీ పిలుపులో భాగంగా ఎంపీడీవో కార్యాలయం ఉంచి గోవింద్ సెంటర్ వరకు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఏడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి ఉలుకూ పలుకు లేదని విమర్శించారు. తక్షణమే డిమాండ్లను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామల్ల మోహన్‌రావు, రామిశెట్టి నరసింహారావు, బోశెట్టి గోపి, కారంగుల కిరణ్, ఎలక రాధాకృష్ణ, ఆర్కె విజయ్‌కుమార్, పడిగ కోటి, కుంజ శ్రీను, అరుణ, కమల, సుమలత, ఝాన్సీ, భుక్య తిరుపతి, కిశోర్, వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



దమ్మపేట, జూలై 12 (ప్రభాతవార్త): మండలంలోని రామచంద్రాపురం-లింగాలపల్లి గ్రామాల మధ్య నూతనంగా మంజూరైన బిటి రోడ్డు పనులను శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు బుధవారం పనులు ప్రారంభించారు. ఐటిడిఏ ద్వారా రూ.1.50కోట్లతో ఈ రెండు గ్రామాల మధ్య ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బిటి రోడ్డు మంజూరి చేయించిన మెచ్చా పనులు ప్రారంభించారు. అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజుల క్రితం ఇదే మండలంలో నాగుపల్లి,చంద్రాపుపాలెం పట్వారిగూడెం, సీతారాం పురంల మధ్య రూ.2.40కోట్లతో రోడ్డు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికులకు జెడ్పీటిసి భోజనాలు



దమ్మపేట, జూలై 12 (ప్రభాతవార్త): గత వారం రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు దంపతులు, కుమారుడు సాయిల ఆధ్వర్యంలో కార్మికులకు బుధవారం భోజనాలు ఏర్పాటు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె శిబిరంలో కార్మికుల సంఘ నాయకులు మాట్లాడుతూ సమ్మెలో భాగంగా ఆకలితో అలమటిస్తున్న వారికి ఒకపూట భోజనం పెట్టి కార్మికుల ఆకలి తీర్చిన జెడ్పీటిసి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా 11వ తేదీన కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేసిన చామర్తి పుండరీ కాక్ష శాస్త్రి కుమారులు చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు కోరారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



అశ్వారావుపేట రూరల్, జూలై 12 (ప్రభాతవార్త): బుధవారం పేటలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ క్రమంలో స్థానిక ప్రధాన సెంటర్‌లో బైఠాయించి ఉచిత విద్యుత్‌పై వ్యాఖ్యలు చేసిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బండి పుల్లారావు, జల్లిపల్లి శ్రీరామమూర్తి, చిన్నంశెట్టి వరలక్ష్మీ, సత్యవరపు సంపూర్ణ, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల సమ్మెకు కొండూరు మద్దతు

పెనుబల్లి రూరల్, జూలై 12, (ప్రభాతవార్త):



పంచాయతీ కార్మికుల గత 7 రోజులుగా చేపట్టిన సెమ్మెకు కాంగ్రెస్ నాయకులు కొండూరుసుధాకర్ బుధవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కారించాలని, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని, కానీస వేతనం రూ. 19 ఇవ్వాలని, కార్మికులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల కు కాంగ్రెస్ పార్టీ అండగా, ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కీసర శ్రీనివాసరెడ్డి, అలుగోజు చిన్న స్వామి, వంగా దామోదర్, ఎడ్ల నర్సింహారావు, గూడూరు మాధవరెడ్డి, యలమంచి రమేష్, తెల్లం సురేష్ పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



అశ్వారావుపేట రూరల్, జూలై 12 (ప్రభాతవార్త): క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలకు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం బహుమతులు ప్రధానం చేశారు. మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రథమ స్థానంలో నిలచిన జట్టుకు ట్రోఫీ అందజేసిన మెచ్చా మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. శారీరక ధృఢత్వానికి క్రీడలు ఎంతో దోహద పడతాయని ప్రతీ రోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

అశ్వారావుపేట రూరల్, జూలై 12 (ప్రభాతవార్త):



గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా 7వ రోజు కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో తమ నిరసనను తెలియ జేశారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన శిబిరంను బుధవారం కాంగ్రెస్ నాయకులు జారె ఆదినారాయణ, జూపల్లి రమేష్, మొగళ్ళపు చెన్నకేశవరావు, సత్యనారాయణ చౌదరి, వేముల భారతి, సత్యవరపు తిరుమల తదితరులు సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. గత 35ఏళ్ళుగా పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాల అమలులో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమాయ్యయని అన్నారు. కనీస వేతనం అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పదోన్నతులు కల్పించాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉదృతం చేస్తామన్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులకు, అదికారులకు కార్మికులు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు యాదగిరి వెంకటప్పయ్య, కేసుపాక నర్సింహారావు, మట్లకుంట కామేశ్వరావు, మూల అప్పన్న, ముత్తారావు, కట్ట శ్రీను, విజయ్‌కుమార్, రంజిత్ సింగ్, బాణాల వరలక్ష్మీ పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

అశ్వారావుపేట రూరల్, జూలై 12 (ప్రభాతవార్త):



అశ్వారా వుపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. స్థానిక ప్రధాన సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అమెరికాలో తెలుగు మహ సభల్లో పాల్గొన్న పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ గురించి మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ పార్టీ వక్రీకరించి మాట్లాడినందుకు గాను ఈ కార్యక్రమం చేసినట్లు తెలిపారు. రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని పార్టీ ఎప్పుడూ రైతులకు అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే రైతులకు మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జారె ఆదినారాయణ, మొగళ్ళపు చెన్నకేశవరావు, జూపల్లి రమేష్, జేష్ట సత్యనారాయణ చౌదరి, అంకత మల్లిఖార్జునరావు, వేముల భారతి, సత్యవరపు తిరుమల, అట్టం రమ్య, జూపల్లి ప్రమోద్, నండ్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెచ్చాకు ఫీల్డ్ అసిస్టెంట్‌ల వినతి

అశ్వారావుపేట అర్బన్, జూలై 12 (ప్రభాతవార్త):



ఎన్ఆర్ఇజిఎస్‌లో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కలిసి తమ గోడను వెలిబుచ్చుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన దమ్మపేట మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలో కలుసుకొని మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, వివిధ కారణాల వలన సస్పెండ్ అయిన ఫీల్డ్ అసిస్టెంట్‌లను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే మెచ్చా సానుకూలంగా స్పందిస్తూ విషయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అశ్వారావుపేట, ములకలపల్లి, చంద్రుగొండ, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి మండలాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట



## దమ్మపేటలో కాంగ్రెస్ పార్టీ ఆందోళన



దమ్మపేట ఏజెన్సీ, జూలై 12, (ప్రభాతవార్త): పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలను బీఆర్ఎస్ పార్టీ నాయకులను వక్రీకరించారని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు, టీపీసీసీ సభ్యురాలు వగ్గెల పూజ అన్నారు. బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌పార్టీపై రేవంత్ రెడ్డిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నందుకు బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. వగ్గెల పూజ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ రైతు పక్షపాతి అని, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రూ. 1 లక్ష రుణ మాఫీ నెరవేర్చలేదని, రైతులకు ఉచిత విద్యుత్ అందించిన మొట్ట మొదటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. రైతులకు రుణమాఫీలు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. పీసీసీ అధ్యక్షు లు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి బీఆర్ఎస్ చేస్తున్న అసత్యాలను ప్రజలు నమ్మవద్దన్నారు. రైతులకు, ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎంపిటీసీ రేగుల భారతి, దమ్మపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేసు రాణి, అత్తులూరి వెంకట రామారావు, పానుగంటి సత్యం, నరేష్, చిన్నశెట్టి యుగేందర్, చిట్టిబాబు, గోపి శాస్త్రి, చవ్వా పోలయ్య, సాయిల నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్‌గా రావు

దమ్మపేట ఏజెన్సీ, జూలై 12, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫామ్ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్‌గా జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు మరియు సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకముంచి రాష్ట్ర ఆయిల్‌ఫామ్ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్‌గా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫామ్ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్‌గా ఎన్నికైన రావు జోగేశ్వరరావుకు ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు, జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, కేవి. సత్యనారాయణ, డా. మన్యం రమేష్ ఆయన అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలి



కల్లూరు, జూలై 12, (ప్రభాతవార్త): మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్‌కు పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు చెవిలో పువ్వుతో నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. ర్యాలీ చేస్తూ తహశీల్దార్ బాబ్జి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్ర అసెంబ్లీలో ప్రకటించిన ప్రకారం జీవో నెంబర్ 8 విడుదల చేసి నేటికి ఐదు నెలలు కావస్తున్నా కార్మికులకు పెండింగ్ వేతనాలు, బిల్లులు అమలుచేయలేదన్నారు. వెంటనే కార్మికులు పెండింగ్ వేతనాలు, బిల్లులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంల దామాల దయాకర్ రావు, మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ మండల నాయకులు పొగా సత్యావతి, రమాదేవి, అప్పర్‌బి, అప్పమ్మ, నాగమణి, రాజకుమారి, ధనమ్మ, సైది, జమున తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు ఒరిగిందేమీలేదు

## -రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ధర్నా

### -దిష్టిబొమ్మ దగ్ధం,,స్తంబించిన రాకపోకలు





*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 12*

రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ , ఇస్లావత్ బన్సీలాల్‌ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు కారేపల్లి క్రాస్‌రోడ్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో వైరా శాసనసబ్యులు లావుడ్యా రాములునాయక్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధుసూధన్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌పార్టీకి, రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. దీంతో ఇల్లందు-ఖమ్మం రహదారులపై గంటకు పైగా ధర్నా నిర్వహించటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్బంగా ఎంఎల్‌సి తాతా మధుసూదన్, వైరా ఎంఎల్‌ఏ రాములునాయక్‌లు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి బిఆర్ఎస్ ప్రభుత్వం వెన్నంటి ఉండి సకాలానికి ఎరువులు, నాణ్యమైన విత్తనాలు రైతుబంధు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించటంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు అయితే పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో తానా సబలో ప్రజల సాక్షిగా తెలంగాణ ప్రజలకు 24 గంటల విద్యుత్ వద్దని 3 గంటలు ఇస్తే సరిపోతుందని చేసిన వా ్యఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు గతంలో కాంగ్రెస్ పరిపాలనలో రైతులకు ఒరిగిందేమీలేదని గత పాలకుల నిర్వాహకంతో కరెంటు ఎపుడు వస్తుందో రాదో తెలియక అర్ధరాత్రి పడిగాపులు కాసిన కాలాన్ని ప్రజలు ఒకసారి గుర్తుంచుకోవాలన్నారు విద్యుత్ మోటార్లు వేయడానికి వెళ్లిన సమయంలో షాక్‌కు గురై రైతు కుటుంబాలు పడిన గోసను రైతులు మర్చిపోరన్నారు తెలంగాణ రైతాంగంపై ప్రజలపై తమకున్న విషయాన్ని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చేసిన వ్యాఖ్యలను రైతులంతా నిలదీయాలని కోరారు. రేవంత్‌రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని తెలంగాణ రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పి హైదరాబాద్‌లో అసెంబ్లీ ముందు ముక్కు నేలకు రాయాలని డిమాండ్‌చేసారు. అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద బిఆర్ఎస్ నేతలు రెవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, జడ్పిటిసి వాంకుడోతు జగన్, ముత్యాల సత్యనారాయణ, రావూరి శ్రీనివాసరావు, ముత్యాల వెంకట అప్పారావు, ఈసాల నాగేశ్వరరావు, దారావత్ మంగీలాల్ అడ్డగోడ అయిలయ్య, మాలోతు కిషోర్, బానోతు కుమార్, ఆదినారాయణ, గుగులోతు పద్మ, భూక్యా రంగారావు, దారావత్ పాండ్యానాయక్, శివరాత్రి అచ్చయ్య, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, చాగంటి కోటయ్య, మండెపూడి కోటి, దేగల ఉపేందర్, వడ్డె శ్రీను, మర్సకట్ల రోశయ్య, బూక్యా రాంకిషోర్, షేక్ గౌస్‌పాషా, షేక్ షఫి, బానోతుకోటి వీరన్న (చక్రం), హారు, నాగేశ్వరరావు, తొగర రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

## -రైతులను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 12*

తెలంగాణ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్న అభియోగంపై బుధవారం కారేపల్లి క్రాస్‌రోడ వద్ద గల సబ్‌స్టేషన్ ముందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఒక్క యూనిట్ కాస్ట రెట్టింపు ధరకు కొనుగోలు చేసి రాష్ట్ర ఖజానాను లూటి చేసి కెసిఆర్ కుటుంబసబ్యులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. పిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరించి పబ్బం గుడుపుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్ ప్రబుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు. రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకే కాంగ్రెస్ పాలనలో ఉచిత విద్యుత పథకాన్ని అందజేసినట్లు చెప్పారు. గతంలో విద్యుత్ వైర్లపై బట్టలు వేసుకోవచ్చన్న గత పాలకుల విదానానికి స్వస్తి చెప్పి రైతుల ప్రయోజనం కోసమే గత కాంగ్రెస్ ఉచిత విద్యుత్ పథకాన్ని అమలుచేసిందన్నారు. నేడు గుమ్మడి కాయలు దొంగలు భుజాల తడుముకున్నట్లు అన్న సామెతలా నేడు అధికార బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని విమర్శించారు వాస్తవాలు మాట్లాడితే వారికి రుచించదని అన్నారు ముమ్మాటికి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తుందని రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా అందజేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, మేదర వీరప్రతాప్ టోనీ, దారావత్ భద్రునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



*వైరా,జులై12,ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చే మాట వట్టి బూటకం అని, రైతులకు కేవలం 10గంటలు, 12 గంటలు కరెంటు ఇస్తూ ప్రైవేటు విద్యుత్ సంస్థల నుంచి అత్యధిక ధరలకు కరెంటు కొనుగోలు చేస్తూ రూ. 60వేల కోట్ల అవినీతికి తెరలేపారని అన్నారు. రైతు పేరు చెప్పి రైతులను మోసం చేసిన కెసిఆర్ బండారాన్ని రేవంత్‌రెడ్డి బయటపెడితే జీర్ణించుకోలేని కెసిఆర్ రేవంత్‌రెడ్డి మాటలు వక్రీకరించి కాంగ్రేస్ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్‌ను ఎత్తు వేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫి చేయకుండా 1వ తారీఖు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం అని రాబోయే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు విజయబాయ్, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, మిట్టపల్లి నాగి, వైరా మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కిసాన్ కాంగ్రేస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, ఎంపిటిసి సభ్యులు మట్టూరి కృష్ణారావు, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్ర హస్తకళ ప్రదర్శన అమ్మకాలు





*వైరా,జులై12,ప్రభాతవార్త:*

వైరాలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం సత్రంబ జార్ నందు చేనేత వస్త్ర హస్తకళ ప్రదర్శన, అమ్మకాలు 8వ తారీఖు నుండి 17వ తారీఖు వరకు ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి రాత్రి 9గంటల వరకు అమ్మకాలు ఉంటాయని మేనేజర్ ఇంద్రజిత్‌సింగ్ తెలిపారు. ఉత్పత్తి ధరలకే అమ్మకాలు ఉంటాయని తెలిపారు. ప్రదర్శనలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బెంగాలీ కాటన్ చీరలు, గుజరాత్ కాటన్ శారీస్, మంగళగిరి డ్రస్ మెటీరియల్స్, వరంగల్ టవల్స్, లుంగీలు, రాజస్థాన్ బెడ్ షీట్స్ దివాన్ సేట్స్, సోఫా కవర్స్, ఖాదీ షర్ట్స్, ఆర్టిఫిషియల్ జువెలరీ హైదరాబాద్ ముత్యాలు, లేడీస్ టాప్స్, లెగ్గిన్స్, కాటన్ షర్టలు, లేడీస్ నైట్ డ్రస్సులు, నైటీలు అన్ని రకాల పుస్తకాలు, చిల్డ్రన్స్ టాయ్స్ సారంగాపూర్ ఫుడ్ ఐటమ్స్ అమ్మకానికి ఉన్నాయని తెలిపారు. వైరా పరిసర ప్రాంత ప్రజలు చేనేత వస్త్ర హస్తకళ ప్రదర్శనను ఉపయోగించుకోవాలని ప్రవేశ ఉచితం తెలిపారు. ప్రజల నుండి మంచి స్పందన ముఖ్యంగా మహిళల నుండి వస్తుందని మేనేజర్ ఇంద్రజిత్ సింగ్ తెలిపారు.




## కన్నతల్లికి తలకొరివి పెట్టిన కూతురు



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 12*

నవ మాసాలు మోసి కని పెంచిన తల్లి బుణాన్ని ఓ కూతురు తల్లికి తలకొరివి పెట్టి తీర్చుకున్న సంఘటన సింగరేణి మండలంలో బుదవారం చోటుచేసుకుంది. మండల పరిదిలోని శాంతినగర్‌కు చెందిన ఇప్ప కౌసల్య బుదవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందింది. మృతురాలికి కుమారులు లేరు, ఇద్దరూ కూతుర్లే, చిన్న కూతురు సుధ హిందూ సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియల్లో పాల్గొని తల్లికి తలకొరివి పెట్టింది.

## పూర్వ విద్యార్ధులచే ఆర్ ఓ ఆర్ ప్లాంటు వితరణ



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 12*

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పూర్వవిద్యార్ధుల సహకారంతో విద్యార్ధులకు తాగునీటిని అందించే క్రమంలో ఆర్ ఓ ఆర్ ప్లాంటుకు ఆర్ధిక సహాయం అందజేయగా బుదవారం కారేపల్లి సిఐ నూనె వెంకేటశ్వర్లు, ఎస్ఐ రామారావులు ప్రారంభించారు. 1993-94 సంవత్సరంలో పదవ తరగతి విద్యార్ధులు చదివిన పాఠశాలకు తమ వంతుగా సహకరించాలనే క్రమంలో తాగునీటి కోసం విద్యార్ధులు పడుతున్న ఇబ ్బందులను గమనించారు. ప్రతి నిత్యం పాఠశాలకు వచ్చే విద్యార్ధులకు స్వచ్చమైన నీటిని అందించే క్రమంలో రూ 65వేల వ్యయంతో ఆర్ ఓ ఆర్ ప్లాంటు నిర్మాణానికి భూక్యా శంకర్ ఆద్వర్యంలో విద్యార్ధులు ఈ వితరణను అందజేసారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు సేవా కార్యక్రమాలను అందించే క్రమంలో పూర్వ విద్యార్ధులు చేస్తున్న కృషిని అబినందించారు. తాము సంపాదించుకున ్న దానిలో ఎంతో కొంత బాగం ఇతరులకు సహాయం అందజేయడం సమాజానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార ్యక్రమంలో భూకా ్య శంకర్, హరి, రత్నం, ప్రభాకర్, శైలజ, అరుణ, మమత, కోటేశ్వరీ పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి



*వైరా,జులై12,ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వైరాలో సిపిఎస్ ఉద్యోగులు జులై23న పాత పెన్షన్ సాధన కోసం హైదరాబాద్‌లో జరిగే ఉద్యోగుల ఐక్యవేదిక సమావేశ గోడ పత్రికను ఆవిష్కరించారు. 2004 నుంచి ఉద్యోగులకు సిపిఎస్ పెన్షన్ విధానాన్ని వర్తింపజేస్తున్నారని, దీనివలన రిటైర్డ్ అయిన తర్వాత ఉద్యోగుల కుటుంబాలకు సరైన భద్రత ఉండదని తెలుపుతూ మరల పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజిజెఎల్‌ఏ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కుప్పిశెట్టి సురేష్, జి.శ్రీనివాసరావు, శ్రీకాంత్, వెంకటముత్యం, సిహెచ్.మధు, కవిత, సుధాకర్, నాగమణి పాల్గొన్నారు.

# రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే

పెనుబల్లి, జూలై 12, (ప్రభాతవార్త)
తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కనగాల వెంకట్రావు అన్నారు. రేవంత్‌రెడ్డి రైతులకు ఉచిత కరెంట్ మూడు గంటలు మాత్రమే చాలుననడంపై మండల పరిధిలోని రామచంద్రరావు బంజర్ సబ్‌స్టేషన్ ముందు పెనుబల్లి మండల బీఆర్ఎస్ నాయకులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాటలు చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించిన చందాన ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఇస్తున్నటువంటి 24 గంటల ఉచిత కరెంట్‌ను మూడు గంటలకు కుదిస్తామంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ వస్తే కరెంట్ తీగలపై బట్టలు



ఆరేసుకోవాలంటూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హేళన చేసిందని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి ఇలా అనడంపై కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఉన్న విలువను ప్రజలు గమనించాలన్నారు. 24 గంటల ఉచిత కరెంట్ ద్వారా వెలుగు జిలుగులతో తెలంగాణ రాష్ట్రం వెలుగుతుందని, దేశానికి తిండి గింజలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్యా వినీల్, జెట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, సర్పంచ్ వాసం రాణి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, యలమర్తి శ్రీను, మండల యూత్ వింగ్ వంగా నిరంజన్ గౌడ్, మరకాల చంటి, మరకాల వెంకి, మల్లెల సతీష్, గోపి, తాళ్ళూరి శేఖర్, సోషల్ మీడియా మరీదు చంద్రశేఖర్, బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అంధకారం : సండ్ర

సత్తుపల్లి, జూలై 12, (ప్రభాతవార్త):
ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని 50 సంవత్సరాలు పారిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలి తెలంగాణను అంధకారంలో ఉంచారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించారు. అమెరికా వేదికగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై చులకనగా వ్యాఖ్యానించడాన్ని నిరసనగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో బుధవారం మర్లపాడు విద్యుత్ సబ్ స్టేషన్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు నిరస ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ
ఆనాడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌ను పరిపాలించిన కాంగ్రెస్‌పార్టీ ప్రజలు మరియు రైతుల యొక్క సమస్యలు పరిష్కరించలేక ఆనాడు



విద్యుత్ కోతల వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, విపరీతమైన కరెంటు కోతలు, ఇన్వెర్టర్లతో ఆనాడు రైతులు కాలం వెళ్ల దీస్తూ కరెంటు కోసం ధర్నాలు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర గుర్తు చేశారు. అమెరికా వేదికగా తెలంగాణ రాష్ట్రాన్ని కించపరిచే విధంగా మాట్లాడి 90 శాతం మంది 3 ఎకరాలలోపు రైతులు ఉన్నారని, ఎకరాకు ఒక గంట విద్యుత్ చాలని, తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పె ట్టే విధంగా మాట్లాడాన్ని ఆయన విమర్శించారు. ఆనాడు కాంగ్రెస్‌పాలనలో విద్యుత్ కోతలతో రైతులు ఆయిల్ ఇంజన్లు బావులలో ఏర్పాటు చేసి పొలాలకు నీళ్లు పెట్టుకున్నారని, ఆనాడు సరైన పంటలు పండక రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారని, నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఆత్మ హత్యలు లేని రాష్ట్రంగా రైతు ఆత్మ గౌరవంతో బ్రతుకుతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపిపి పగట్ల వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ ఎం. సుమలత సురేష్,డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యా సంస్థలు బంద్ విజయవంతం

సత్తుపల్లి, జూలై 12, (ప్రభాతవార్త):
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యా వ్యవస్థపై చిత్త శుద్ధి లేకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష అనుబంధ విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో బుధవారం విద్యా సంస్థలు బంద్ నిర్వహించారు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నియోజకవర్గమైన సత్తుపల్లిలో ఉమెన్స్ కళాశాల నుండి రింగ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి విద్యా సంస్థలను సంపూర్ణంగా బంధ్ చేయించారు. అనంతరం పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు సుమారు రూ. 5 వేల 300 కోట్లు విడుదల చేయ కుండా విద్యార్థు లను, మరియు కళాశాల యాజమాన్యులను ప్రభు త్వం అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి పేద విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగి స్తుంటే విద్యార్థులకు చెల్లించాల్సి న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లను 3



సంవత్స రాలపాటు చెల్లించకుండా కేజీ టూ పీజీ ఉచిత విద్య అంటూ ఇబ్బందులకు గురి చేయడమేనా కేసీఆర్ అభివృద్ధి పాలన అని వెంకటేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే గుర్తించి ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేసి ఆదుకోవాలని నాయకులు నాగకృష్ణ, నవీన్, రమ్య, రాజేశ్వరి, అంజలి, పరమేష్,కావ్య, యూన్నీ, అహల్య తదితరులు పాల్గొన్నారు.

# 17న సత్తుపల్లి రానున్న ఆయిల్ ఫెడ్ చైర్మన్



సత్తుపల్లి, జూలై 12, (ప్రభాతవార్త):
రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృ ష్ణారెడ్డి ఈనెల 17, 18వ తేదీలలో సత్తుపల్లిలో పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వ ర్యంలో ఆయిల్‌పామ్ పంటలు సాగు చేసేం దుకు పెద్ద ఎత్తున రైతులను ప్రోత్స హిస్తున్నోంది. కొత్తగూడెం జిల్లాలో పామాయిల్ పంటలపై విస్తారంగా రైతులు సాగు చేస్తూ అధిక లాభాలను రైతులు గడిస్తున్నారు. ఆ జిల్లాలో అశ్వారావుపేట మరియు దమ్మపేట మండలం అప్పారావుపేటలో ప్రభుత్వం ఆధ్వర్యంలో పామాయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పామాయిల్ పంట సాగు పట్ల ఖమ్మం జిల్లాలో సైతం రైతులు మక్కువ చూయించి ఇష్టానుశారంగా సాగు చేస్తుం డటంతో రైతుల యొక్క శ్రేయస్సు దృష్ట్యా నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం కల్లూరు గూడెం గ్రామంలో ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తుంది. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రోత్సా హంతో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఈ గ్రామంలో ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగింది. అట్టి ప్రదేశాన్ని ఆయి ల్ ఫెడ్ స్వా ధీనం చేసుకొని చుట్టూ కాంఫౌండ్ వాల్ నిర్మాణం చేయడం కూడా జరిగింది. ఇట్టి పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ ప్రదేశాన్ని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి పై తేదీలలో సందర్శించడానికి రానున్నారు. పైన తెలిపిన తేదీలలో అ శ్వారావుపేటలో అధునపు ఫ్యాక్టరీ నిర్మాణ పనులను ప్రారంభించడానికి కూడా వస్తున్నట్లు సమాచారం.




# ఆర్ఆర్ సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించిన సండ్ర

సత్తుపల్లి, జూలై 12, (ప్రభాతవార్త):



సత్తుపల్లి పట్టణంలోని వేంసూరు రోడ్డులో ఎంపీడీవో కార్యాలయానికి ఎదురుగా అత్యాధునికి టెక్నాలజీ సౌకర్యా లతో ఆర్ఆర్.వాటర్ సర్వీ సింగ్ సెంటర్‌ను బుధవ ారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా అధునాతమైన టెక్నాలజీతో సర్వీసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన బొల్లిపోగు సరేష్‌ను ఎమ్మెల్యే సండ్ర అభినందించారు. ఈ సర్వీసింగ్ సెంటర్‌లో వాటర్, ఫోమ్ సర్వీసింగ్‌లను హైడ్రాలిక్‌లపై చేయడంతో వాహనాల హెయిన్ డ్రయర్, టైర్ ఫిల్లింగ్ సౌకర్యం ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరి కొద్ది రోజులలో సాంకేతిక పరిజ్ఞానంతో వాహనదారులకు మరెన్నో సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, కౌన్సిలర్లు షేక్. చాంద్‌పాషా, ప్రకాష్‌రావు, నడ్డి ఆనందరావు, బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, అంకం రాజు, గఫార్ తదితరులున్నారు.

# ఈత పట్ల అవగాహన అవసరం

## డాల్ఫిన్‌లో నేషనల్ స్విమ్మింగ్ డే వేడుకలు



సత్తుపల్లి, జూలై 12, (ప్రభాతవార్త):
జాతీయ నేషనల్ స్విమ్మింగ్‌డేని పురస్కరించుకొని సత్తుపల్లి డాల్ఫిన్ స్విమ్మింగ్‌పూల్‌లో బుధవారం ఈత పట్ల సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,, జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు అధికారి వెంకటాచార్యులు అవగాహన కల్పించారు. ఈత పట్ల అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈత పోటీలలో విజేతలైన వారికి అతిథులచే సత్కారం చేయడం జరిగింది. నేటి యువత సెల్ ఫోన్, ఫేస్ బుక్ వంటి వాటి భారిన పడకుండా ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలని డాల్ఫిన్ స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు వసువులేటి నాగేశ్వరరావు, అవినాస్‌రావులు సూచించారు. ఈ కార్యక్రమంలో జలాశనాలు, నీళ్లలో యోగా పోటీలలో గెలుపొందిన గాదిరెడ్డి రాంబాబురెడ్డి, జి. కృష్ణయ్య, బచ్చు శ్రీనివాసరావు, డా. అశోక్ కుమార్‌లను శాలువాలతో సత్కరించారు. ఈత పోటీలలో విజేతలుగా నిలచిన సాత్విక్, జ్ఞాన్ దీప్, మన్విత్‌లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సృజనాసాహితి నిర్వాహకులు జి. రామకృష్ణ, రామిశెట్టి శ్రీనివాసరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సత్యాగ్రహ మౌనదీక్షలో పాల్గొన్న నాయకులు

కల్లూరు, జూలై 12, (ప్రభాతవార్త)



ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధిపై బిజేపి అనుసరి స్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలకు నిరసనగా బుధ వారం హైద్రాబా ద్‌లోని గాంధీ భవన్‌నందు ఏర్పాటు చేసిన సత్యాగ్ర 'హ మౌనదీక్షలో మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్‌తో పాటు స్టేట్ ఎస్సీ డిపిటి కన్వీనర్ కొండూరు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**-ప్రధాన రహదారి పై ధర్నా, రాస్తారోకో**

*నేలకొండపల్లి, జూలై 12 ప్రభాతవార్త:* ఉచిత విద్యుత్ పై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యానాలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు బుధవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. అనంతరం ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై వారు నినాధాలు చేస్తూ ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఉచిత విద్యుత్ వద్దంటే రేవంత్‌రెడ్డిని రైతులు ఉరికించి కొడతారని వారు హెచ్చరించారు. కేసిఆర్, కేటిఆర్ నాయకత్వం వర్ధిల్లాలని, బిఆర్ఎస్ జిందాబాద్ అంటూ వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, స్దానిక పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గందు సతీష్, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్



నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, రాయపూడి శ్రీనివాసరావు, కొండా కనకప్రసాదు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, పాపినేని వెంకటనారాయణ, సూరేపల్లి వేణునాధం, పతానపు నాగయ్య, కుక్కల సామేలు, బచ్చలకూరి శ్రీనివాసరావు, నల్లాని మల్లిఖార్జునరావు, ఆకుల వెంకయ్య, పగిడికత్తుల రాంబాబు, మంకెనపల్లి రాము, కైలాసపు వెంకటేశ్వర్లు, కాటూరి ప్రసాదు, దాసరి ఉదయ్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ హస్తం పార్టీ పేటెంట్: గోపాలరెడ్డి

**బిఆర్ఎస్ గ్లోబల్స్ ప్రచారాన్ని నమ్మొద్దు:**

*కామేపల్లి, జూలై 12 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం కొత్తలింగాల విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు. కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు భారీగా తరలివచ్చి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమెరికాలో రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్‌పై మాట్లాడిన విషయాలను తప్పుగా బిఆర్ఎస్ ప్రచారం చేయడాన్ని నిరశిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి ఉచిత కరెంట్ అందించిన చరిత్ర కాంగ్రెస్‌దే అన్నారు. ఉచిత విద్యుత్ ఇవ్వడం హస్తం పార్టీ పేటెంట్ అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడం బిఆర్ఎస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న గ్లోబల్స్ ప్రచారాన్ని రైతులు, ప్రజలు ఎంతమాత్రం నమ్మొద్దుఅన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, సర్పంచ్ మాలోత్ రాంచందర్, ఉపసర్పంచ్ భూక్యా సునీతశ్రీరాములు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుదేవెండ్ల



రామకృష్ణ, బిసిసెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, సోషల్ మీడియాకో ఆర్డినేటర్ ఆలోత్ మోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చెరుకుమల్ల బుచ్చయ్య, నల్లమోతు వెంకటనర్సయ్య, మాలోత్‌బావ్‌సింగ్, అజ్మీరా శివ తదితరులు పాల్గొన్నారు.




## కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం



*నేలకొండపల్లి, జూలై 12 ప్రభాతవార్త:* ఉచిత కరెంట్ పేరిట విద్యుత్ చౌర్యంకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి కేసిఆర్ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు

బుధవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. అనంతరం ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి

పై వారు నినాధాలు చేస్తూ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సిఎం కేసిఆర్ డౌన్ డౌన్, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, రాహుల్‌గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, ఎంపిటిసి రేగూరి వాసవి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, పగిడికత్తుల సుదర్శన్, యంద్రాతి రుషికేష్, మాగం సైదులు, చిట్టా సైదారెడ్డి, చిదుముల జానారెడ్డి, వెంకన్న, సుధాకర్, మామిడి సుభద్ర, యడవల్లి నాగరాజు, విజయ్, వీరబాబు, శ్రీకాంత్, రాచకొండ అయ్యప్ప, సురేష్, మురళీ పాల్గొన్నారు.

## సమ్మెకు మండల సర్పంచ్‌ల సంఘం సంఘీభావం



*నేలకొండపల్లి, జూలై 12 ప్రభాతవార్త:* గ్రామ పంచాయతీ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన రిలే నిరవధిక సమ్మె బుధవారం నాటికి ఏడవ రోజుకు చేరింది. ఈ శిభిరాన్ని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, అమ్మగూడెం గ్రామ సర్పంచ్ గండు సతీష్ , మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్ సందర్శించి తమ మద్దతును, సంఘీభావంను తెలిపారు. ఈ నిరవధిక సమ్మె శిభిరంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు ఎస్‌కే.రహమతుల్లా, మండల కమిటీ అధ్యక్షుడు లక్కం రామారావు, ఉపాధ్యక్షులు ములుగు వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టపింజర బాబు, ప్రధాన కార్యదర్శి జార్జి, కోశాధికారి వాసిపల్లి అనిత, ప్రచార కార్యదర్శి ఎస్‌కే.మస్తాన్, సభ్యులు వంగూరి నాగరాజు, సుధాకర్, వీరబాబు, ఉస్మాన్, గురుస్వామి, మామిడి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల శ్రీను, అరుణ, అనూషా, పగిడికత్తుల జానమ్మ, పుల్లయ్య, సైదులు, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## 17వ రోజుకు పార్టు టైమ్ స్వీపర్‌ల దీక్ష

*నేలకొండపల్లి, జూలై 12 ప్రభాతవార్త:* తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలం లోని వివిద ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌లు పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన నిరాహారదీక్ష బుధవారం నాటికి 17వ రోజుకు చేరింది. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న పార్టు టైమ్ స్వీపర్‌లను ఫుల్ టైమ్ స్వీపర్‌లుగా గుర్తించాలని, కనీస వేతనం రూ. 27వేలు ఇవ్వాలని, జీవో నెంబర్ 45 ప్రకారం తొలగించిన స్వీపర్‌లను తిరిగి విధులలోకి తీసుకోవాలని, మృతి చెందిన స్వీపర్‌లకు చెందిన కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. దీక్షకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మంగా వెంకటేశ్వర్లు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, ఎండి వాజిద్ తమ మద్దతును, సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమాంఖాదర్, పి.నర్సింహారావు, జి.రాంబాబు,

## రైతు బీమా కోసం కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారు దరఖాస్తు చేసుకోవాలి



*కామేపల్లి, జూలై 12 ప్రభాతవార్త:* రైతు బీమా కోసం కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారు దరఖాస్తు చేసుకోవాలని కామేపల్లి మండల వ్యవసాయఅధికారి బి.తారాదేవి బుధవారం కోరారు. జూన్ 18వ, తేదీలోగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది 18 నుంచి 59ఏళ్ల వయస్సు కల్గిన వారు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని తెలిపారు. రైతులు స్వయంగా వచ్చి దరఖాస్తు ఫారంను అందించాలని అన్నారు. దరఖాస్తు ఫారంకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను జతపర్చి సంబంధిత వ్యవసాయ విస్తారణాధికారులు (ఏఈవో)లకు అందజేయాలని కోరారు. ఈ సదవకాశంను రైతులు వినియోగించుకోవాలని కోరారు.

## సత్యాగ్రహ మౌన దీక్షలో పాల్గొన్న ప్రవీణ్‌నాయక్



*కామేపల్లి, జూలై 12 ప్రభాతవార్త:* ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీపై మోడీ సర్కార్ అనర్హత వేటు వేయడాన్ని నిరశిస్తూ టిపిసిసి ఆధ్వర్యంలో బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన సత్యాగ్రహ మౌన దీక్షలో కామేపల్లి జడ్‌పిటిసి సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ పాల్గొన్నారు. రాహుల్ గాంధీ విషయంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత రాజకీయ విధానాలను తీవ్రంగా ప్రవీణ్‌నాయక్ నిరసించారు. స్వార్ధ రాజకీయాలను, నియంతృత్వ వైఖరులను సత్వరమే విడనాడాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## వీల్‌చైర్ వితరణ

**వైరా, జులై12, ప్రభాతవార్త:** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో లయన్ కట్టా శేఖర్‌బాబు, లక్ష్మీరాణి దంపతుల కుమారుడు సాయి హర్షిత్ పుట్టినరోజు సందర్భంగా వైరాకి చెందిన పల్లపు ఏడుకొండలుకు వీల్‌చైర్ ఆర్థిక సాయం అందించారు.

## అంగన్‌వాడి కేంద్రంలో అక్షరాభాస్యం



*కామేపల్లి, జూలై 12 ప్రభాతవార్త:* కామేపల్లి హరిజన వాడ అంగన్‌వాడి కేంద్రంలో అక్షరాభాస్యం కార్యక్రమంను పండుగ వాతావరణంలో బుధవారం నిర్వహించారు. మల్లారపు రేవతి కుమార్తె ఐశ్వర్య అక్షరాభాస్యంను సర్పంచ్ అజ్మీర అర్జున్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, రెండవ సంతకం దారుడు రాయల లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, అంగన్‌వాడి టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ సాంప్రదాయ బద్ధంగాప్రారంభించారు. కుమార్తె ఐశ్వర్య అక్షరాభాస్యం సందర్భంగా రేవతి 10 మంది ప్రీస్కూల్ పిల్లలకు పలకలను పంపిణీ చేశారు. ఐసిడిఎస్ సేవలను తల్లులు, పిల్లలు, గర్భిణీలు వినియోగించుకోవాలని కోరారు. పౌష్టికాహారం పిల్లల ఎదుగుదల, ఆరోగ్య అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిసి కాశిమల్ల సరోజని, వీరస్వామి, నాగేందర్‌బాబు, తల్లులు రామళ్ల రాణి, దివ్య, గండమాల స్వప్న, నోసిన్ని రాంబాయి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## కామేపల్లిలో మోకాళ్లపై నిలబడి నిరసన

*కామేపల్లి, జూలై 12 ప్రభాతవార్త :* కామేపల్లిలో గ్రామ పంచాయితీ కార్మికులు అర్ధనగ్నంగా మోకాళ్లపై నిలబడి బుధవారం నిరసన వ్యక్తం చేశారు. 7వ, రోజు సమ్మెలో భాగంగా వినూత్న తరహాలో వర్షంలో తడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. వారం రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ సర్కార్ స్పందించకపోవడంబాధకరం అన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు దీక్షలు కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు. దుగ్గికృష్ణ, ఎన్‌వి రాకేష్ మాట్లాడుతూ జీతాలు పెరుగుతాయని, మాకు పర్మినెంట్ అవుతుందని, ఎన్నో ఆశలతో తెలంగాణ ఉద్యమంలో కొట్లాడినారని అయినా బ్రతుకులు మారలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపతల వెంకన్న, మేకల మల్లిఖార్జున్‌రావు, నరాటి నాగేశ్వరావు, శీలపాక శేషయ్య, వర్ల ఈసాక్, మేకల రామారావు, జర్పుల దశరధ్, వీరు, అజ్మీర రమేష్‌నాయక్, నవీన్, కొండమీది రవి, కన్నెబోయిన హనుమంతరావు, పెరుగు శ్రీను, భక్తియా, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పాషా, కిషన్, బద్యా, భరత్, హతిరాం, రామా, సురేష్, వంశీ, ధర్మా, రమేష్, పాల్గొన్నారు. కార్మికుల దీక్షకు అంగన్‌వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు దుగ్గి పాపారాణి, మద్దులపల్లి ఎంపిటిసి గుగులోత్ గబ్రునాయక్, బిఆర్ఎస్ నాయకులు అజ్మీరా రాజు నాయక్ మద్దతు తెలిపారు.

# ఖమ్మం నగర స్వరూపాన్ని మార్చేశాం

-ప్రతి డివిజన్‌లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించాం
-అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేశాం.. ఇంకా చేస్తాం
-రూ.50కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులు మొత్తం కార్పొరేషన్ అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తున్నాం
-రూ.30కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసిన మంత్రి పువ్వాడ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వ సహకారంతోనే ఖమ్మం నగర ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించగలిగామని, కనీస సదుపాయాలు లేని స్థాయి నుండి మెట్రో నగరాలకు దీటుగా ఖమ్మంను తీర్చిదిద్దామని రాష్ట్ర రవాణా శాఖమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలో పలు డివిజన్‌లలో ఎస్‌డీఎఫ్, సుడా నిధులు రూ.3.80 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 50 డివిజన్‌లో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, 48వ డివిజన్‌లో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.90లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థపన చేశారు. 42వ డివిజన్ రాతి దర్వాజ వద్ద ఎస్‌డీఎఫ్ నిధులు రూ.90లక్షలతో నిర్మంచనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వైరా రోడ్డు వద్ద సుడా నిధులు రూ.20లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజీతో నిర్మించిన సీసీ రోడ్స్‌లను ప్రారంభించారు. 38వ డివిజన్ ఖిల్లాలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.90లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఒక్క ఫైనాన్షియల్ లోనే ఎస్‌డీఎఫ్ రూ.50కోట్లు, సుడా నిధులు రూ.12 కోట్లు, ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ.20 కోట్లు ఇలా కొట్లాది రూపాయలు నిధులు తెచ్చుకున్నామన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరానికి మరేట రూ.300కోట్ల పనులు ఉన్నాయని, వాటిని తెచ్చుకుంటే ఖమ్మం నగరం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకున్న వారం అవుతామని పేర్కొన్నారు. అందుకు మళ్ళీ తెలంగాణ ప్రభుత్వాన్ని, కేసీఆర్‌కి ఖమ్మంను గెలిపించుకుని హ్యాట్రిక్ కొట్టాలని, అందుకు ప్రజలు బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. ప్రతి డివిజన్‌లో దాదాపు 3 కిలోమీటర్ల మేర సీసీ డ్రెయిన్‌లను వేస్తున్నామని, కార్పొరేషన్ మొత్తం 33 కిలోమీటర్లు పూర్తిస్థాయిలో కాల్వల నిర్మాణం చేస్తామన్నారు. నగరంలో గతంలో 25వేల నల్లా కనెక్షన్స్ ఉండగా నేడు 75 వేల నల్లాల కనెక్షన్స్‌ను ఇంటింటికీ వచ్చామన్నారు. ప్రతి ఇంటికి శుద్ధి చేసిన త్రాగునీరు ఇస్తున్నామని పేర్కొన్నారు. మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఎంఈ కృష్ణలాల్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డీఈలు నవ్యజ్యోతి, స్వరూప రాణి, ఏఎంసీ ఛైర్మన్ దోరెపల్లి శ్వేత, కార్పొరేటర్లు రాపర్తి శరత్, తోట గోవిందమ్మ రామారావు, పాకాలపాటి విజయ శేషగిరిరావు, ఆలియా షౌకత్‌అలీ, దాదే అమృతమ్మ సతీష్, పసుమర్తి రామ్మోహన్, ఆర్‌జేసీ కృష్ణ, శీలంశెట్టి వీరభద్రం, పొన్నం వెంకటేశ్వర్లు, పగడాల నాగరాజు, తాజుద్దీన్, తౌసిఫ్, మెహబూబ్ అలీ, సలీం, ఆసిఫ్, అఫ్సర్, అరేంపుల వీరభద్రం, దోరేపల్లి రవి, కన్నం ప్రసన్న కృష్ణ, మజీద్, ముజాహిద్, తన్నీరు శోభారాణి, షకీన, ఫిరోజ్, మౌసిన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను సుందరంగా, ఆహ్లాదంగా తీర్చిదిద్దాలి

- మన ఊరు మనబడి కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 12 - ప్రభాతవార్త: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే పాఠశాలలను సుందరంగా, ఆహ్లాదంగా తీర్చిదిద్దాలని జిల్లాకలెక్టర్ అనుదీప్ అన్నారు. బుధవారం ఐడీవోసీ సమావేశ హాలులో మన ఊరు - మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులపై విద్య, ఇంజనీరింగ్, కాంట్రాక్టర్లుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన ఊరు - మనబడిలో ఎంపిక చేసిన పాఠశాలలను బ్రహ్మాండంగా బెస్టు స్కూల్స్‌గా తయారు చేయాలని చెప్పారు. మన ఊరు - మనబడిలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ఇప్పటి వరకు 43 కోట్ల విలువైన పనులు చేపట్టగా రూ.41 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. నిధుల కొరత లేదని, నిధులు రావడం లేదన్న అపోహను కాంట్రాక్టర్లు నమ్మవద్దని అన్నారు. పాఠశాలలను బాగు చేసేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రంగులు వేయడానికి సిద్ధంగా ఉన్న పాటశాలలను ఈ నెలాఖరులోగా రంగులు వేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో సోమశేఖరశర్మ, టీఎస్‌డబ్ల్యూఐడీసీ ఈఈ నాగేశం, ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లా, ఇరిగేషన్ ఈఈ సురేష్, శ్రీనివాస్, పీఆర్ ఈఈ మంగ్యా పాల్గొన్నారు.



## మళ్లీ ఆ చీకటి రోజులు మనకొద్దు

-రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదు అని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ విప్, భద్రాద్రి జిల్లా ప్రెసిడెంట్, పినపాక ఎమ్మెల్యే రేగా ఆదేశం మేరకు బుధవారం మండల కేంద్రంలో రైతులు, భారాస నాయకులతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను రైతులతో కలిసి దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాయం ముందు ధర్నా నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ఐటీసీ బీఆర్టీయు అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి, కోయగూడెం సర్పంచ్ తుపాకుల రామలక్ష్మీ, పలువురు ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ సైన్యం యుద్ధం చేయాలి



-పినపాక గెలుపే లక్ష్యంగా పని చేయాలి
-అన్ని అవకాశాలు వినియోగించుకోవాలి
-పినపాక నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, జులై 12 : ఎన్నికల సమయం వచ్చిందని గులాబి సైన్యం యుద్ధం చేయాలని పినపాక గెలుపే లక్ష్యంగా యువత పని చేయాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండల కేంద్రంలోని గిరిజన భవన్ నందు పినపాక నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మంచి ఆలోచనతో ముందుకు నడవాలని యువతకు పిలుపునిచ్చారు. అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకుని శక్తివంచన లేకుండా పార్టీ గెలుపు కోసం శ్రమించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒకే నినాదంతో ముందుకు వెళ్తున్నాయని, ఆ రెండు పార్టీలు బీఆర్‌ఎస్‌ను చూసి బెంబేలెత్తుతున్నాయని అన్నారు. ఒకరు ధరణి రద్దు, ఉచిత విద్యుత్ వద్దు అని, మరొకరు విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టాలంటున్నారన్నారు. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం అని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో బుద్ధరాజు నవీన్‌బాబు, సాగర్‌యాదవ్, బొట్టి రవిప్రసాద్, జి.రంజిత్‌కుమార్, హర్షవర్ధన్, చరణ్, చైతన్య, లక్ష్మారెడ్డి, పాయం ప్రవీన్, రామకృష్ణ, పూర్ణ, కృష్ణ, సృజన్ పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా
ఖమ్మం సిటీ బ్యూరో, క్రైం, కలెక్టరేట్, వైద్య విభాగం, అగ్రికల్చర్, కల్చరల్, రఘునాధపాలెం, కొణిజర్ల
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం రీజినల్ మేనేజర్ సెల్: 8008003364
ఇ.వెంకటనర్సయ్య చీఫ్ బ్యూరో సెల్: 90591 02555